

భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మించిన ఘనత మా ప్రభుత్వానిదే

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశాం

సంపుటి : 03 సంచిక : 326 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 10-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఆరోగ్యాంధ్ర నిర్మాణంలో
# అందరూ భాగస్వాములు కావాలి
### క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు ఉండాలి..

నదీ గర్భంలో రాజధాని ఉందని అనడం అవగాహన రాహిత్యం

ఆరోగ్యాంధ్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు.



ఆరోగ్యాంధ్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో మిగతా 2లో

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు కేంద్రం నయా ప్లాన్



అందుకే ఇలాంటి నిర్ణయం: గడ్కరీ

గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో మిగతా 2లో

## రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు
# 'రాయలసీమ ఎత్తిపోతల' ఇన్సూరెన్స్ లాంటిది
### బాబు స్వార్థ ప్రయోజనాల కోసం 'సంజీవని తాకట్టు'

ఇలాంటి పథకాన్ని చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారు

శ్రీశైలంలో 777 నుంచి 825 అడుగుల మధ్య రోజూ 8 టీఎంసీలు తరలిస్తున్న తెలంగాణ



శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు. పోతిరెడ్డిపాడు నుంచి పూర్తి స్థాయిలో నీటిని తరలించాలంటే 881 అడుగులు ఉండాలి. తెలంగాణ 777--825 అడుగుల మధ్య రోజుకు 8 టీఎంసీల నీళ్లు వాడుకుంటుంటే, మనం కేవలం 0.6 టీఎంసీలు మాత్రమే తీసుకుంటున్నాం. మిగతా 2లో

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును
# జైలుకు పంపే కుట్ర



❄కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లాంటి సీనియర్ నేతలను జైలుకు పంపాలని కుట్ర చేస్తున్నారని.. అక్రమ కేసుల్లో ఇరికించాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.

❄సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్‌కు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు.

❄ఉత్తమ ఇంటెలిజెన్స్ అధికారిగా గుర్తింపు పొందిన రిటైర్డ్ ఐపీఎస్ ప్రభాకర్‌రావును ఏ1గా చేశారని.. చట్టబద్ధంగా విధులు నిర్వర్తించడమే ఆయన చేసిన పాపమా? అని ప్రశ్నించారు.

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లాంటి సీనియర్ నేతలను జైలుకు పంపాలని కుట్ర చేస్తున్నారని.. అక్రమ కేసుల్లో ఇరికించాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు
# ఉచితంగా బూట్లు, బెల్టులు

### మధ్యాహ్న భోజనంలో రాజీ పడొద్దు
### 'ఉపాధి'ని దెబ్బతీస్తే సహించం: సీఎం రేవంత్
### బీజేపీ కుట్రలను గ్రామగ్రామానా ఎండగడతాం
### 20 నుంచి గ్రామగ్రామాన సభలు

మునిసిపోల్స్‌లో అంతటా కాంగ్రెస్ జెండా ఎగరాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల మరో కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి గవర్నమెంట్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ఉచితంగా బూట్లు, బెల్టులు పంపిణీ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

ఇప్పటికే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ ఉచితంగా ఇస్తుండగా.. బూట్లు, బెల్టులు కూడా ఇస్తే బాగుంటుందని విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం రేవంత్ అంగీకరించారు.

దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో మొదటి విడతలో బాలికలు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

అదేవిధంగా ఇకపై ప్రభుత్వ స్కూళ్లలో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ సచివాలయంలో విద్యాశాఖపై కీలక సమీక్ష నిర్వహించారు.

విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల మరో కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి గవర్నమెంట్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ఉచితంగా బూట్లు, బెల్టులు పంపిణీ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.కాగా ఇప్పటికే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ ఉచితంగా ఇస్తుండగా.. బూట్లు, బెల్టులు కూడా ఇస్తే బాగుంటుందని మిగతా 2లో

# సీఎం రేవంత్ కబ్జాకోరు



⌘భూములు అమ్మిన డబ్బులతోనే పరిపాలన

⌘కేయూ భూములను అమ్మేందుకు యత్నాలు

⌘ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కబ్జాకోరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు.

⌘అందినకాడికి భూములన్నీ అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతోనే పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కబ్జాకోరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. అందినకాడికి భూములన్నీ అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతోనే పరిపాలన సాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి వరంగల్‌కు వచ్చిన మిగతా 2లో

## ముందు కాల్చి పడేసి.. ఆ తర్వాత మాట్లాడతాం

గ్రీన్‌లాండ్‌పై దాడి చేస్తే కమాండర్ల ఆదేశాల కోసం ఎదురుచూడకుండా కాల్పులు జరపాలని సైన్యానికి డెన్మార్క్ సూచన



ఆర్కిటిక్ ప్రాంతంలోని వ్యూహాత్మక ద్వీపం గ్రీన్‌లాండ్‌ను తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని అమెరికా భావిస్తున్న నేపథ్యంలో డెన్మార్క్ తీవ్రంగా స్పందించింది. మిగతా 2లో

## అన్వేష'తో 2026కి శ్రీకారం...
## మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా EOS-N1 ఉపగ్రహ ప్రయోగం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ మిగతా 2లో

# వెనెజువెలా చమురు మాదే

మధ్యంతర ప్రభుత్వం నుంచి మార్కెట్ ధరకే కొనుగోలు చేస్తాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టీకరణ



కారకాస్: వెనెజువెలాలోని అపారమైన చము రు నిల్వలను దోచుకోవడానికే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో మిగతా 2లో

# మొత్తం ఆ సీసీ ఫుటేజ్ బయటపెట్టాలి



▶▶దూరంగా ఉన్న ఫుటేజీ కాదు... దగ్గరగా ఉన్న కెమెరాల ఫుటేజీ విడుదల చేయండి

▶▶వైసీపీ కార్యకర్త, ఒక మీడియా ప్రతినిధిని అరెస్ట్ చేసిన పోలీసులు

▶▶ఈ వ్యవహారంలో వైసీపీ పాత్ర లేదన్న భూమన

కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తోందని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ మిగతా 2లో

## వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో
# సంతకం పెట్టాను

### జగ్గన్న ప్రభలతీర్థానికి 400 ఏళ్ల చరిత్ర
### అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
### మన భూములపై ఆయన ఫొటో ఏంటి?

తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో సీఎం చంద్రబాబు పర్యటన

రాజముద్రతో కూడిన 'మీ భూమి - మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కాజేసేందుకు గత ప్రభుత్వం కుట్ర పన్నిందన్న చంద్రబాబ

ఇకపై భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత

గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు.

తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు.




గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మిగతా 2లో

## జగన్ రాయలసీమ బిడ్డ కాదు...
# అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్



❖సీమ అభివృద్ధి టీడీపీ పుణ్యమే

❖రాయలసీమ ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలోనే రూపుదిద్దుకున్నాయన్న బీటెక్ రవి

❖పులివెందుల మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును జగన్ తన కమీషన్ల కోసం ఆపారని ఆరోపణ

❖రిషికొండ ప్యాలెస్‌పై ఉన్న శ్రద్ధ భోగాపురం ఎయిర్‌పోర్టుపై లేదని ఎద్దేవా

మాజీ ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ బిడ్డ కాదని, ఆ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్న క్యాన్సర్ గడ్డ అని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నేత బీటెక్ రవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## ముందు కాల్చి పడేసి.. ఆ తర్వాత మాట్లాడతాం

ఎవరైనా తమ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే, సైనికులు పై అధికారుల ఆదేశాల కోసం వేచి చూడకుండా వెంటనే ఎదురుదాడి చేయాలని డెన్మార్క్ రక్షణ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు 1952లో ప్రవేశపెట్టిన 'షూట్ ఫస్ట్ (ముందు కాల్పులు జరపండి) అనే నిబంధనను డెన్మార్క్ ప్రభుత్వం తాజాగా ధ్రువీకరించింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తే అది నాటో కూటమి ముగింపునకు దారితీస్తుందని డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సెన్ హెచ్చరించారు. ఒక నాటో సభ్య దేశంపై మరొక సభ్య దేశం దాడి చేయడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ భద్రతా వ్యవస్థకే ముప్పు అని ఆమె పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్ కేవలం తన సొంత ప్రజలకు మాత్రమే చెందుతుందని, దాన్ని ఎవరూ కొనుగోలు చేయలేరని ఆమె తేల్చి చెప్పారు.గ్రీన్‌లాండ్ ప్రాంతంలో రష్యా, చైనా నౌకల సంచారం ఎక్కువగా ఉందని, ఇది అమెరికా జాతీయ భద్రతకు ముప్పు అని ట్రంప్ వాదిస్తున్నారు. కేవలం ఒప్పందాల ద్వారా కాకుండా, గ్రీన్‌లాండ్‌పై పూర్తి యాజమాన్య హక్కులు ఉండాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సైతం డెన్మార్క్ రక్షణ చర్యలను విమర్శిస్తూ గ్రీన్‌లాండ్ భద్రత విషయంలో ఐరోపా దేశాలు విఫలమయ్యాయని ఆరోపించారు.మరోవైపు, ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు డెన్మార్క్, గ్రీన్‌లాండ్ రాయబారులు వాషింగ్టన్‌లో శ్వేతసౌధం అధికారులతో చర్చలు జరుపుతున్నారు. వచ్చే వారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో డెన్మార్క్ అధికారులతో భేటీ అయ్యే అవకాశం ఉంది. 1951 నాటి ఒప్పందం ప్రకారం గ్రీన్‌లాండ్‌లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకునే హక్కు ఇప్పటికే అమెరికాకు ఉన్నప్పటికీ, ఆ భూభాగాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ నిర్ణయం ఇప్పుడు అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.

## అన్వేష'తో 2026కి శ్రీకారం...

## మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ **(EOS-N1)**తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు.ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన **EOS-N1**కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది.ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన 'కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ణ అనే ఒక చిన్న రీ–ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు.

## వెనెజువెలా చమురు మాదే

దంపతులను అక్రమంగా నిర్బంధించారంటూ ప్రపంచమంతటా ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. వెనెజువెలా చమురు తమదేనని తేల్చిచెప్పారు. అయితే, మార్కెట్ ధరకే కొనుగోలు చేయబోతున్నామని వెల్లడించారు. 30 మిలియన్ల నుంచి 50 మిలియన్ల బ్యారెళ్ల అత్యధిక నాణ్యత కలిగిన చమురును వెనెజువెలా మధ్యంతర ప్రభుత్వం నుంచి స్వీకరిస్తామని తెలిపారు. ఈ మేరకు ట్రంప్ మంగళవారం సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఎలాంటి ఖర్చు లేకుండా బలప్రయోగంతో చమురును సొంతం చేసుకోవడానికి ట్రంప్ కుట్రలు సాగిస్తున్నారంటూ వస్తున్న విమర్శలను పరోక్షంగా ఖండించారు. "స్టోరేజీ నౌకల్లో చమురును వెనెజువెలా నుంచి నేరుగా అమెరికాలోని అన్‌లోడింగ్ కేంద్రాలకు తరలిస్తాం. అమెరికా అధ్యక్షుడిగా నా నియంత్రణలో ఉన్న డబ్బును వెనెజువెలా, అమెరికా ప్రజలకు కచి?చతంగా మేలు జరిగేలా ఖర్చు చేస్తాం" అని ట్రంప్ తేల్చిచెప్పారు.

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును జైలుకు పంపే కుట్ర

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్‌కు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. ఉత్తమ ఇంటెలిజెన్స్ అధికారిగా గుర్తింపు పొందిన రిటైర్డ్ ఐపీఎస్ ప్రభాకర్‌రావును ఏ1గా చేశారని.. చట్టబద్ధంగా విధులు నిర్వర్తించడమే ఆయన చేసిన పాపమా? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పేర్లు చెప్పాలని ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని.. థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతోపాటు చాలా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తెలుగు సీరియల్స్‌లాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపిస్తున్నారని.. మొదట ఏర్పాటు చేసిన సిట్‌తో ఏమీ తేలలేదని అన్నారు. 350 మంది సాక్షులను జూబ్లీహిల్స్ పీఎస్‌లో విచారణ చేసినా ఏమీ తేలలేదన్నారు. మళ్లీ నలుగురు సీనియర్ ఐపీఎస్‌లతో సిట్ ఏర్పాటు చేశారని.. మళ్లీ విచారణ చేసి సాగదీస్తున్నారని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సీనియర్ ఐపీఎస్‌ను 14 రోజుల పాటు పోలీస్ కస్టడీలో విచారించారని తెలిపారు.

## సీఎం రేవంత్ కబ్జాకోరు

ఆయన హనుమకొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వంద ఎకరాలను అమ్మేశారని, మౌలానా ఉర్దూ యూనివర్సిటీకి సంబంధించిన వేల కోట్ల రూపాయల విలువైన 50 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం స్వాధీనం చేసుకున్నారని రాంచందర్‌రావు ఆరోపించారు. ఇప్పుడు కాకతీయ విశ్వవిద్యాలయం భూములపై కన్నేసి, వాటిని కూడా అమ్మకానికి పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటుతుందని రాంచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని గెలిపిస్తే కేంద్రం నిధులతో పట్టణాలను సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతం పెరగడంతోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కేసీఆర్ ఓటీపీలాగా అసెంబ్లీకి ఒకసారి వచ్చి మాయమైపోయారని ఆయన చెప్పారు.

## మొత్తం ఆ సీసీ ఫుటేజ్ బయటపెట్టాలి

భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కూటమి పాలనలో నిత్యం అపచారాలు జరుగుతున్నాయన్నారు. తిరుమలలో మద్యం బాటిళ్ల వెనుక వైఎస్సార్‌సీపీ పాత్ర ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు"తప్పుడు కేసు బనాయించి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ నాయుడు ప్రైవేట్ సైన్యమే కొండపై తిష్ట వేసింది. ఖాళీ మద్యం బాటిళ్లను కవర్ చేసినవారిపై తప్పుడు కేసులు పెట్టారు. ఆ సీసీ ఫుటేజ్ బయటపెట్టమని సవాల్ చేస్తున్నా. 25 గోనె సంచులు నిండా ఖాళీ మద్యం బాటిల్స్ బయట పడింది నిజం కాదా?. చంద్రబాబు, బీఆర్ నాయుడు ఒత్తిళ్లతో కోటిని బలవంతంగా కొట్టారు. తిరుమల టు టౌన్ సీఐ శ్రీరాములు..వైఎస్సార్‌సీపీ కార్యకర్త మణిని కొట్టారు.బీఎన్.ఎస్ సెక్షన్ 152 పెట్టడం అత్యంత దారుణం. న్యాయమూర్తులు ఉన్నారు కాబట్టి మేము బతికి బట్టకడుతున్నాం.

## జగన్ రాయలసీమ బిడ్డ కాదు... అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తామే ఒత్తిడి తెచ్చి ఆపామని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడాన్ని పట్టుకుని వైసీపీ నేతలు ఇప్పుడు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ అసమర్థత, కమీషన్ల కక్కుర్తి వల్లే రాయలసీమ ప్రాజెక్టులు కుంటుపడ్డాయని ఆరోపించారు."తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం వల్లే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆగిపోయాయని అప్పటి మంత్రి హరీశ్ రావు స్వయంగా చెప్పారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మించిన ఘనత మా ప్రభుత్వానిదే

భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకొచ్చింది తామేనని మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఖండించారు.భోగాపురం ఎయిర్ పోర్టును నిర్మించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూటమి సర్కార్ ఆపేసిందని జగన్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. నిజానికి ఆ ప్రాజెక్టును అటకెక్కించింది జగన్ ప్రభుత్వమేనని కేశినేని చిన్ని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు ఇంకా జగన్ మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుండటం ఆయనకు మింగుడు పడటం లేదని విమర్శించారు.

## దివంగత ఎన్టీఆర్ దీవెనలతో

## వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశాం

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో మూలనపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా బూట్లు, బెల్టులు

విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం రేవంత్ అంగీకరించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో మొదటి విడతలో బాలికలు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఇకపై ప్రభుత్వ స్కూళ్లలో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో విద్యాశాఖపై కీలక సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు అందించే అల్పాహారం , మధ్యాహ్న భోజనం నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. భోజనం తయారీలో పారదర్శకత, పరిశుభ్రత ఉండేలా ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలా చేయడం వల్ల ఆహారాన్ని ఒకే చోట వండి అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడం ద్వారా నాణ్యతను నిరంతరం పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా సర్కార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఒకే చోట అందించడమే ఈ పాఠశాలల లక్ష్యమని అన్నారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆహార తయారీ ప్రక్రియలో అత్యాధునిక సాంకేతికతను జోడించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ప్రత్యేకంగా సూచనలను చేశారు. కాలుష్యం లేకుండా ఇంధన పొదుపు కోసం సోలార్ కిచెన్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. పర్యావరణ హితంగా ఉండే ఈ విధానం ద్వారా వంట పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కుట్రలను సహించబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో 140 కోట్ల జనాభాలో 80 శాతం మంది ఉపాధి హామీ పథకంపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఈ పథకం పేదల ఆత్మ గౌరవాన్ని పెంచిందని, దీని రూపకల్పన, అమలుకు తెలుగు రాష్ట్రాలే వేదికయ్యాయని సీఎం గుర్తు చేశారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మోదీ ప్రభుత్వం తెచ్చినప్పుడు, వాటికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాడారని చెప్పారు. చివరకు రైతులకు క్షమాపణ చెప్పి, కేంద్ర ప్రభుత్వం ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా చేయడంలో రాహుల్‌గాంధీ విజయవంతమయ్యారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ అంశంపై మోదీతో దేశానికి క్షమాపణ చెప్పిస్తామన్నారు. ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలానికి ఒక ఇన్‌చార్జ్‌ను నియమిస్తామని, తాను కూడా ఒక మండల బాధ్యత తీసుకుంటానని సీఎం వెల్లడించారు. ఫిబ్రవరి 3 నుంచి తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని, ములుగు సభకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని ఆహ్?వనిస్తామని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి రోజున రాష్ట్ర ఎంపీలు నిరసన తెలపాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓట్లు తొలగించే ఎస్ఐఆర్ (సర్) వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇల్లు లేని , ఆస్తి లేని పేదలకు ఉన్న గుర్తింపు కార్డే ఓటు అని, పేదల గుర్తింపును తొలగించేందుకు ఓట్లను తీసేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ ఎస్ఐఆర్ తీసుకొచ్చిందని విమర్శించారు. ఎప్పుడైతే ఓటు హక్కు తొలగిస్తారో, అతని ఆధార్ కార్డు, రేషన్‌కార్డు కూడా పోతుందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు రద్దయి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి దేశంలో ఉండాలో, లేదో అని నిర్ణయించే శక్తి కూడా భారతీయ జనతా పార్టీ చేతిలోకి వెళ్తుందని ధ్వజమెత్తారు. సర్ పేరుతో ఓట్లను తొలగించి కోట్లాది మంది పేదలను ఈ దేశ పౌరులే కాదు అని చెప్పి, వారిని తిరిగి వెట్టి చాకిరి కింద బానిసలుగా తయారు చేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని చోట్ల కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సీఎం రేవంత్ చెప్పారు. గల్లీ గల్లీ కాదు, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తాను ముఖ్యమంత్రి అయ్యానని, తెలంగాణ ఎప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచిందని పేర్కొన్నారు. దేశం ఇబ్బందుల్లో ఉందని, ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వీబీజీ -- రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ఏఐసీసీ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్టు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రకటించారు.

# వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో సంతకం పెట్టాను

దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు.భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు. గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు.ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు. ఈ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు సత్వరమే అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.'మీ భూమి-మీ హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు పట్టా పాస్ పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహించినందుకు ఆయన సీరియస్ అయ్యారు. ప్రభుత్వ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇంకోసారి ఇలా చేస్తే కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.రాయవరం గ్రామ సభలో ..తూర్పుగోదావరి జిల్లా రాయవరంగ్రామ సభలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీలో అధికారులకు సీఎం చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. 900 మంది పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేస్తే అంతమంది ఈ సభలో లేరని మండిపడ్డారు. గ్రామ సభల్లోనే ప్రజలకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇళ్లు, కార్యాయాల వద్ద పాస్ పుస్తకాలు పంపిణీ చేయొద్దన్నారు. ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా, రైతుల భూమి, వాళ్ల హక్కును నెరవేర్చే బాధ్యత అధికారులదని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని జేసీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.కాగా రాజముద్ర వేసి కొద్ది రోజులుగా రైతులకు ప్రభుత్వ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తోంది.

# రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు 'రాయలసీమ ఎత్తిపోతల' ఇన్సూరెన్స్ లాంటిది

ఇలాగైతే నీటి మట్టం ఎప్పుడు 881 అడుగులకు చేరుతుంది? ఎప్పుడు శ్రీశైలం నిండుతుంది? శ్రీశైలంలో 881 అడుగుల స్థాయిలో నీళ్లు ఎన్ని రోజులు ఉంటాయి? ఎప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కిందనున్న రిజర్వాయర్లకు నీళ్లు వస్తాయి? రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల పరిస్థితి ఏమిటి ? చిత్తూరు జిల్లాలోనే పుట్టిన చంద్రబాబు ఏరోజైనా ఈ ఆలోచన చేశాడా? రాయలసీమ ఎత్తిపోతలపై చంద్రబాబు, జల వనరుల శాఖ మంత్రి కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఖండిస్తారని అందరూ భావించారు. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టే స్థాయికి దిగజారిపోరని ప్రతీ రైతూ ఆశించారు. కానీ.. ఆశ్చర్యకర రీతిలో రాయలసీమ ఎత్తిపోతల అవసరమే లేదంటూ చంద్రబాబు బరితెగించి మాట్లాడటమే కాకుండా, జలవనరుల మంత్రితో మాట్లాడించిన మాటలు చూస్తుంటే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తను (చంద్రబాబు) చేసుకున్న రహస్య ఒప్పందానికి అధికారికంగా ఆమోద ముద్ర వేసినట్లుగా కన్పిస్తోంది. స్వలాభం కోసం ప్రజలకు ఎంతటి ద్రోహమైనా, ఎంతటి మోసమైనా చేయడానికి చంద్రబాబు వెనుకాడడని మరోసారి రుజువైంది. తన స్వార్థం కోసం పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్టే.. జన్మనిచ్చిన సీమకు కూడా ఏమాత్రం వెనుకాడకుండా వెన్నుపోటు పొడుస్తాడన్నది మరోసారి నిరూపితమైంది.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, గాలేర్నునగరి, ఎస్సార్బీసీ, చెన్నైకి తాగునీరు రూపంలో దాదాపు 101 టీఎంసీల కేటాయింపులున్నాయి. ప్రస్తుత స్పిల్ లెవల్ 841 అడుగులు. ఈ స్థాయిలో నీరు ఉంటే కేవలం 2 వేల క్యూసెక్కులు వస్తుంది. 854 అడుగులకు నీరు చేరితే 7 వేల క్యూసెక్కులు వస్తుంది. ఈ లెక్కన పూర్తి సామర్థ్యం 44 వేల క్యూసెక్కుల నీరు కిందకు (కాలువలోకి) రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులకు నీరు చేరాలి. గత 20 ఏళ్లలో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే కేటాయించిన మేరకు నీళ్లు వాడుకోగలిగాం. మరొకవైపు యథేచ్ఛగా ఎత్తిపోతలు, పవర్ హౌస్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ రోజుకు 8 టీఎంసీలను శ్రీశైలం నుంచి తెలంగాణ దిగువకు తరలిస్తూ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తున్న పరిస్థితి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ ఎత్తిపోతల అత్యంత అవశ్యం. గుక్కెడు నీళ్ల కోసం అల్లాడిపోతున్న ప్రజల గొంతు తడపాలని, ప్రజలకు మంచి చేయాలని ఆలోచన చంద్రబాబుకు ఎప్పుడూ ఉండదు. ఎప్పుడుచూసినా దిక్కుమాలిన అబద్ధాలు, మోసాలు. ప్రజల కోసం చీకు, చింతా లేవు. చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ దొంగ పనులే. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు కొత్తదేమీ కాదు. రాయలసీమ, నెల్లూరు, చెన్నైకి తాగునీటి అవసరాలు తీర్చేందుకు గతంలో కేటాయింపుల మేరకు ముందే కట్టి ఉన్న రిజర్వాయర్లకు నీటిని సప్లిమెంట్ చేసే పథకమే ఇది.కృష్ణా నదిలో వరద వచ్చే రోజులు ఏటా తగ్గిపోతున్నాయి. ఏడాదిలో 20ృ30 రోజులకు మించి వరద రావడం లేదు. మరొకవైపు లిఫ్టులు, పవర్ హౌస్‌ల ద్వారా తెలంగాణ ఎడాపెడా రోజుకు 8 టీఎంసీల నీళ్లు తోడేస్తోంది. శ్రీశైలం నుంచి 777ృ825 అడుగులకే నీళ్లు ఖాళీ చేసేస్తున్నారు. ఈ పరిస్థితిలో తక్కువ సమయంలోనే ఇప్పటికే కట్టి ఉన్న ప్రాజెక్టులకు నీళ్లు నింపలేని పరిస్థితిని చక్కదిద్దేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టాం. దీంట్లో కొత్త రిజర్వాయర్లు ఏమీ లేవు. ఉన్న రిజర్వాయర్లకు నీళ్లు పంపేందుకు ఉద్దేశించిందే ఈ ప్రాజెక్టు.అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్.. అందరూ మాట్లాడేది ఒకటే భాష. అందరూ అన్నదమ్ములమే. తెలంగాణ ప్రాంతం వాళ్లకు నష్టం చేయాలని జగన్ ఏ రోజూ ఆలోచన చేయడు. కానీ మన రాష్ట్ర ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవడం మన ధర్మం. కొంత మంది పాలకులు ఇందులో ఎమోషనల్ డ్రామాలు ప్లే చేసి, భావోద్వేగాలను రెచ్చగొట్టి.. ఇరు ప్రాంతాల ప్రజల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేయడం చాలా తప్పు. అందరూ అన్నదమ్ములుగానే ఉన్నాం.. కలిసి మెలిసి ఉన్నాం.. కలిసి మెలిసి పెరిగాం.. అలాగే ఉండాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మన స్వదేశీ కృత్రిమ మేధ(ఏఐ) మోడల్స్ విశిష్టంగా ఉండాలని చెప్పారు. సమాజ పురోగతి కోసం కృత్రిమ మేధను ఉపయోగించుకోవాలని స్పష్టంచేశారు. డేటా గోప్యత సూత్రాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేసే ఏఐ మోడల్స్ రూపొందించాలని సూచించారు. అదేసమయంలో నైతికతను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

# ఆరోగ్యాంధ్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సూపరింటిండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సవాళ్లను అధిగమించి చిత్తశుద్ధితో పని చేయాలని వారికి సూచించారు. గతంతో పోలిస్తే ఓపీ, ఐపీలో చాలా మార్పులు తీసుకురాగలిగామని పేర్కొన్నారు.ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవల పట్ల సంతృప్తి కనిపిస్తోందన్నారు. అయితే కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలు పరిశుభ్రంగా లేవనే ఆరోపణలు వచ్చాయని తెలిపారు. లోటుపాట్లను గుర్తించి వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిందన్నారు.ఆసుపత్రులకు ఎక్కువ మంది వస్తున్నారంటే అది వైద్య సేవల మెరుగుదలకు నిదర్శనం అన్నారు. వీలైనంత త్వరగా వైద్య సేవలను అందించేందుకు సాంకేతిక వినియోగాన్ని పెంచాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఆసుపత్రుల పనితీరుపై వివరాల సేకరణ జరుగుతోందని తెలియజేశారు. 24 శాతం ఇంకా మెరుగుదల సాధించాల్సి ఉందన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న వైద్యుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని.. వారిని ఉపేక్షించబోమని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వడమే కాదు అవసరమైతే విధుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు.మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడింది తానే ఒకసారి చూసుకుంటే.. ఆయన అవగాహనా రాహిత్యం అర్థం అవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తుంది.. సంపూర్ణ అవగాహన లేని వ్యక్తిని గతంలో సీఎంగా ఎన్నుకున్నామా అనిపించేలా ఆయన మాటలు కనిపిస్తాయి.. అడ్డదిడ్డమైన వితండ వాదన చేస్తూ తన అవగాహన రాహిత్యాన్ని ఆయనే తెలుపుకున్నారు.. రాజధాని అంశంలో డొంక తిరుగుడు మాటలు మాట్లాడారని మంత్రి సత్యకుమార్ విమర్శించారుఇక, నదీ గర్భంలో రాజధాని అమరావతి ఉందని అనడం అవగాహన రాహిత్యం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న రాజధానులే అభివృద్ధి చెందిన విషయం తెలుసుకోవాలి.. అవాకులు చవాకులు పేలుతూ కాలి కింద నేల కదలకుండా, పార్టీలో నాయకులు వెళ్ళిపోకుండా చూసుకుంటున్నారు అని మండిపడ్డారు. ఎన్ని నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తయ్యాయో ఎప్పుడైనా పరిశీలించారా అని ప్రశ్నించారు. గండికోట ముంపు ప్రాంతాల వారికి 10 లక్షల పరిహారం చెల్లించారా అని క్వశ్చన్ చేశారు. పోలవరం ఛిద్రమౌతుంటే చూస్తూ కూర్చున్నారు.. వరద ప్రాంతాలను హైవే నుంచి, రైలు ప్రమాదాన్ని హెలికాప్టర్ నుంచి చూసిన ఆయన అవగాహన రాహిత్యం బయట పెట్టుకున్నారని సత్యకుమార్ పేర్కొన్నారు.ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇవాళ(శుక్రవారం) ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుద్ధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. **ABHA** యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు కేంద్రం నయా ప్లాన్

ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది.ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సులో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమర్జెన్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు.దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి **(V2V)** కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ **V2V** టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు.ఈ టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు





**జి.మాడుగుల. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి ముందస్తు వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పండగ వాతావరణంతో కళకళలాడింది. భోగి పండుగను ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణాన్ని రెండు రంగుల ముగ్గులు, అందమైన తోరణాలతో అలంకరించారు. వేడుకలలో భాగంగా భోగి మంటను స్థానిక ఎస్సై సాయిరాం పడాల్ ప్రారంభించారు. అనంతరం భోగి మంట చుట్టూ సంప్రదాయ దింసా నృత్యాన్ని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఎస్సై సాయిరాం పడాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే తప్పకుండా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పాఠశాల చైర్మన్ రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆదినారాయణ, రమణమూర్తి, నాగేశ్వరరావు, సింహాచలం, కళావతి, రాజులమ్మ, నాగరత్నం, సంధ్యారాణి, సావిత్రి, ఎస్.ఎం.సీ, సభ్యుడు చిన్నబ్బాయి, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ఎస్సై సాయిరాం పడాల్.



**జి.మాడుగుల. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై సాయిరాం పడాల్ విద్యార్థులకు సూచించారు. జి.మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత నేరాల బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మత్తుకు అలవాటు పడితే చదువులో వెనుకబడటం, ఆరోగ్యం క్షీణించడం, కుటుంబ సభ్యులకు తీవ్ర మానసిక వేదన కలగడం తప్ప మరేమీ ఉండదన్నారు. చాలా మంది యువకులు మత్తు పదార్థాల కారణంగా నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మత్తు పదార్థాల ప్రభావంతో ఆలోచనా శక్తి తగ్గి, భవిష్యత్తుపై దృష్టి కోల్పోతారని, చివరకు కుటుంబం, సమాజం నుంచి దూరమవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాలను పెట్టుకొని చదువుపై దృష్టి సారించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మత్తు పదార్థాల పట్ల భయం, జాగ్రత్త పెరిగిందని పాఠశాల సిబ్బంది తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నాగరాజు ఉపాధ్యాయులు ఆదినారాయణ రమణమూర్తి నాగేశ్వరరావు సింహాచలం కళావతి రాజులమ్మ నాగరత్నం సంధ్యారాణి సావిత్రి ఎఎంసి సభ్యుడు చిన్నబ్బాయి పాల్గొన్నారు.

## ఈ నెల 11న బీసీల సామాజిక న్యాయ సభ

బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలి

కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ హామీని అమలు చేయాలి

42%రిజర్వేషన్ ను బడ్జెట్ పార్లమెంట్ సమావేశం లో పెట్టాలి

బీసీ ఇంటలెక్షువల్ ఫోరం రాష్ట్ర నాయకులు ఎస్. రమేష్ గౌడ్ డిమాండ్




**మహబూబ్ నగర్ .జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 11న ఆదివారం క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాలో జరిగే పాలమూరు సామాజిక న్యాయ సభను బీసీ లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలవచ్చి విజయవంతం చేయాలని బీసీ ఇంటలెక్షువల్ ఫోరం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎస్. రమేష్ గౌడ్ తెలిపారు. పాలమూరు సామాజిక సభ కు ముఖ్య అతిథులు మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, డా. విశారాధన్ మహారాజ్ లు విచ్చేయుచున్నారని అన్నారు. బీసీ లకు 42%శాతం రిజర్వేషన్ లు బడ్జెట్ పార్లమెంట్ సమావేశంలో పెట్టి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ లలో బీసీ లకు జరిగే అన్యాయం పై ఫైర్ అయ్యారు. జనాభా ప్రాతిపదికన అమలు చేయకుండా బీసీలను అనగదొక్కుతూ ఉన్నారని ఆరోపించారు.అన్ని పార్టీలు రాబోయే ఎన్నికలలో మున్సిపల్, జడ్ పి టి సి, ఎం పి టి సీ జనాభా దమాషా పద్ధతిలో సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ 42%శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు.రానున్న బడ్జెట్ లో ప్రవేపెట్టడానికి రాహుల్ గాంధీ బీజేపీ పై ఒత్తిడి తేవాలని అన్నారు.బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుఎస్ ఇచ్చినట్లుగా తెలంగాణ లో బిసిలకు 42%శాతం రిజర్వేషన్ లు అమలుకు సహకరించాలన్నారు. తెరాస బీసీ ల తరుపున పోరాటం చేయాలని కోరారు. ఈ సమావేశం లో బెక్కెం జనార్దన్, లక్ష్మణ్ గౌడ్, బీసీ జాక్ రాష్ట్ర నేత సారంగి లక్ష్మ కాంత్,బీసీ నాయకులు మెట్టు కాడి ప్రభాకర్ లు పాల్గొన్నారు

## "సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎసు




**వికారాబాద్ జిల్లా. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షితంగా పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అబద్ధాలు... మోసాలు.. అవినీతే జగన్ కు గాలి, నీరు, ఆహారం : ప్రత్తిపాటి







ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** అబద్ధాలు... మోసాలు.. అవినీతే జగన్ బతికిస్తున్న గాలి, నీరు, ఆహారమని, నిత్యం ప్రజల భావోద్వేగాలు, మనశ్శాంతితో ఆటలాడందే ఆయనకు పూటగడవదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి, వినతులు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు అందించే ప్రతి సమస్య పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని, ప్రతి శాఖతో నిత్యం సమన్వయం చేసుకుంటూ అర్జీల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, తమపరిధిలోని సమస్యల్ని రోజుల వ్యవధిలోనే చక్కదిద్దుతున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలన్న దురాలోచనే జగన్ ది**

జగన్ ఐదేళ్ల పాలనలో నరకాన్ని చవిచూసిన ప్రజలు మరలా ఎప్పటికీ ఆయన కుట్రరాజకీయాల్ని నమ్మరని, అవినీతి, దోపిడీకి అలవాటుపడిన జగన్ కు కూటమిప్రభుత్వ సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి ఎప్పటికీ మింగుడుపడదని ప్రత్తిపాటి తెలిపారు. విలేకరుల సమావేశం పేరుతో నిరాధార ఆరోపణలతో ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే జగన్ ఎజెండాగా పెట్టుకున్నారని, సొంత మీడియాను అడ్డు పెట్టుకొని చేస్తున్న విషప్రచారానికి ఆయన ప్రజలకు సమాధానం చెప్పుకునే రోజు వస్తుందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోవాలన్న దురాలోచనతోనే జగన్ ల్యాండ్ పూలింగ్ కు అనుకూలంగా ఉన్న రైతుల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. నదీ గర్భానికి, నదీ ఎగువభాగానికి తేడా తెలియకుండా జగన్ విలేకరుల సమావేశంలో ఏదేదో మాట్లాడి, రాయలసీమకు అన్యాయం జరుగుతోందని చెబుతుంటే ప్రజలు తలలు పట్టుకుంటున్నారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ఆయన ప్రవర్తన, భాషలో రాష్ట్రం అభివృద్ధి చెందకూడదన్న లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలపై జగన్ చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరన్నారు. రాజధానికి చట్టబద్ధత కల్పించేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలించకూడదన్నదే జగన్ ప్రయత్నమని ప్రత్తిపాటి చెప్పారు. ప్రెస్ మీట్ల పేరుతో తన అబద్ధాల్ని ఎలాగైనా ప్రజలతో నమ్మించాలన్న తాపత్రయం జగన్ లో కనిపిస్తోందన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రఖ్యాత సంస్థలు, ఎం.ఎన్.సీ కంపెనీలకు తప్పుడు మెయిల్ పెట్టడం దానిలో భాగమేనన్నారు. జగన్ తలకిందులుగా తపస్సు చేసినా అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోలేడన్నారు.

**తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు.. జగన్ బురద రాజకీయాల్లో భాగమే.**

జగన్ , వైసీపీ, వారి అనుకూల మీడియా ప్రభుత్వంపై బురదజల్లేందుకు చివరకు పవిత్రమైన తిరుమలను కూడా విషరాజకీయాలకు వాడుకునే ప్రయత్నం ఆయన బురద రాజకీయాల్లో భాగమేనని ప్రత్తిపాటి తెలిపారు. ఖాళీ మద్యం సీసాలతో తిరుమలలో దొంగనాటకాలు ఆడిన వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారన్నారు. రాష్ట్ర భవిష్యత్, యువత ఆశలు, ఆశయాల సాధన కోసం చంద్రబాబు లోకేశ్ లు పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించారని, అవినీతి పరులే దాన్ని గ్రహించలేని స్థితిలో ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. పనిచేసే వారుఎవరో, తమను మోసగించేవారు ఎవరో ప్రజలకు ఇప్పటికే అర్థమైందన్నారు. 2027 నాటికి అమరావతి, పోలవరం తొలిదశ పనులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఐదేళ్ల జగన్ మోసాలు, మాయమాటలు, దుర్మార్గాలను ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలు మళ్లీ ఎప్పటికీ ఆయన్ని నమ్మరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మురకొండ మల్లిబాబు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిన ఆదివాసీ మహిళపై దాడులు



వై రామవరం అక్రమ నిర్మాణాలు వెంటనే కూల్చాలి

ఆదివాసి సంక్షమ పరిషత్ డిమాండ్






**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా వై రామవరం మండల కేంద్రంలో విస్తరిస్తున్న అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిన ఆదివాసీ మహిళపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆదివాసి సంక్షమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వై రామవరం మండలంలో పర్యటించి, మండల కేంద్రంలో ఉన్న పలు అక్రమ కట్టడాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసినందుకు దాడికి గురైన లండ శారదా దేవిని ఆయన పరామర్శించారు. గత సోమవారం కలెక్టర్ బిరాంచ్‌లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినందుకు శారదా దేవిపై దాడి జరిగిందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా ఆయన ఖండించారు. బాధితురాలిపై జరిగిన దాడుల వెనుక కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కుంజ శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో అమల్లో ఉన్న 1/70 చట్టం, భూ ఆక్రమణ నిషేధ చట్టం--1905, సుప్రీంకోర్టు జారీ చేసిన 188 జీవో, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని జారీ చేసిన రిట్ పిల్ నెం.47/2025 ఆదేశాల ప్రకారం వై రామవరం మండల కేంద్రంలో ఉన్న అక్రమ కట్టడాలన్నింటిని తక్షణమే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా స్థిర నివాసాలు, వ్యాపార సముదాయాలు, వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ అక్రమాలపై ఆదివాసీలు, ఆదివాసీ సంఘాలు ఫిర్యాదు చేస్తుంటే, స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు అక్రమ కట్టడాల దారులతో కుమ్మక్కై ఫిర్యాదుదారులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. లండ శారదా దేవిపై వరుసగా జరుగుతున్న దాడులను ఆదివాసి సంక్షమ పరిషత్ తీవ్రంగా పరిగణిస్తోందని, మండలంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలపై కేంద్ర, రాష్ట్ర హోంశాఖలు, జాతీయ మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్, గిరిజన కమిషన్, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అలాగే శారదా దేవిపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ఐటీడీఏ రంపచోడవరంలోని కలెక్టర్ గ్రీవెన్స్‌ను ముట్టడించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసులందరూ ఐక్యంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు లండ శారదా దేవితో పాటు కట్రం అనూష, బత్తుల యుగంధర్, వీర ప్రతాప్ కుమార్, కట్టుపల్లి జయలక్ష్మి, బత్తుల జయలక్ష్మి, కాసు భారతి, ముళ్ల కుమారి, కట్రం పోతురాజు, కోటం శ్రీను, లండ రాజేష్, బత్తుల బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి వెళ్లాలంటే చుట్టూ తిరగాల్సిందే




హైవే రోడ్డు మరమ్మత్తులతో ప్రయాణికులు అవస్థలు

**కొయ్యూరు అల్లూరు జిల్లా జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారి నిర్మాణపు సంస్థ నిర్వహణతో ప్రయాణికులు అష్ట కష్టాల పడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాజమండ్రి నుండి విజయనగరం వరకు విస్తరిస్తున్న జాతీయ రహదారి అనేక చోట్ల మరమ్మత్తు పనులు చేపట్టడంతో ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు నేటి నుండి ఆ రహదారి కొంద వెళ్లేందుకు ఈ నెల 13 వరకు నిలుపుదల చేసినట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటనలో విడుదల చేశారు దీంతో కృష్ణ దేవి పేట మీదుగా చింతపల్లి, జిల్లా కేంద్రమైన పాడేరు, రంపచోడవరం వెళ్లే ప్రయాణికులు వ్యయ ప్రయాసలకు గురై నర్సీపట్నం మీదుగా వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొయ్యూరు మండలంలో వివిధ ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సంక్రాంతి సెలవులు నేపథ్యంలో తమ సొంత గ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఆ రహదారిలో లేకపోవడంతో వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ద్విచక్ర వాహనాలు కలిగిన తల్లిదండ్రులు మాత్రమే ఈ రహదారులో తమ పిల్లలను ఇండ్లకు తీసుకు వెళ్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఏజెన్సీ కి ముఖద్వారమైన గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట కు నిత్యం చింతపల్లి జికె వీధి మండలాల్లో వివిధ గ్రామాల నుండి ప్రజలు నిత్యవసర సరుకులు నిమిత్తం అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు ఈ సమయంలోనే ఈ జాతీయ రహదారి మరమ్మత్తు నిర్మాణపు పనులు చేపట్టడంతో ఆ ప్రాంతప్రయాణికులు చింతపల్లి మీదుగా నర్సీపట్నం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ మరమత్తు పనులను సంక్రాంతి పండుగ అయిన తర్వాత చేపట్టినట్లయితే ఎవరికి అంతగా ఇబ్బందులు కలగవని మరికొందరు ప్రయాణికులు భావిస్తున్నారు. ఏది ఏమైనా జాతీయ రహదారి మరమత్తులను అపద్యంలో ప్రయాణికులు ఈనెల 13 వరకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి

# అంగరంగ వైభవంగా నాగం వెంకటపతి జన్మదిన వేడుకలు





15 కార్ల ర్యాలీతో శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**గోకవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ హై స్కూల్ చైర్మన్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగం వెంకటపతి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జగంపేట శాసనసభ్యుడు, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై వెంకటపతికి ఆశీస్సులు అందించారు. గోకవరం మండలంలోని నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు 15 కార్లతో భారీ ర్యాలీగా తరలివచ్చి వెంకటపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే ర్యాలీ జగ్గంపేట టీడీపీ పార్టీ కార్యాలయానికి చేరుకుంది. అక్కడ జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కుమార్ వెంకటపతికి శాలువా కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగం వెంకటపతి మాట్లాడుతూ, తనకు ఆరాధ్యులు, గురుసమానులైన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కుమార్ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే తనపై అభిమానంతో 15 కార్లతో ర్యాలీగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మండల కన్వీనర్ పిల్లా అర్జున్ సారధి (చంటిబాబు), తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, తంటికొండ పెద్ద చెరువు చైర్మన్ బద్దిరెడ్డి రవి, ఎస్.బాబు, మాజీ ఎంపీటీసీ గడ్డం బాబు, సిద్ధ పవన్, మండిగ గంగాధర్, తంటికొండ దేవస్థానం డైరెక్టర్లు చింతల నాగు, చప్పిడి పెంటరాజు, మాదేపల్లి వంశీ, పల్లా నరేష్, వరుసాల హరి తదితరులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అఖండ భూమి
శనివారం 10-01-2026

# గురుకులం పిలుస్తోంది..

5 నుంచి 9 తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనవరి 21 వరకు దరఖాస్తుకు గడువు

ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష

మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి వెల్లడి




**జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 2026 - 27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటీవల ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేశారు. 5 నుంచి 9వ తరగతిలో చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ గురుకుల విద్యాలయాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన సీటు కేటాయించనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట, అదేవిధంగా ఇందిరా నగర్ గురుకులాల్లో అడ్మిషన్ పొందేందుకు అర్హత పరీక్ష నిర్వహించి ప్రవేశాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అవసరమైన సర్టిఫికెట్లు..**

ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, కులం, ఆదాయం జిరాక్స్, పాస్పోటోతో సమీప మీసేవా కేంద్రంలో సంప్రదించాలి. గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలలోపు ఉన్న వారు అర్హులు. గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన ఉంటుంది. గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అన్ని పత్రాలతో మీసేవ కేంద్రాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.



**మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి, ఇందిరానగర్ , కేశంపేట**

ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుంది. దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీసెట్. సీజీజీ. జీఓవీ. ఇన్ అనే వెబ్సైట్ లేదా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. కేశంపేట అదేవిధంగా ఇందిరానగర్ మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి వెల్లడించారు.

# సంక్రాతి సెలవులను ప్రైవేట్ స్కూల్ కళాశాలల యాజమాన్యలు కచ్చితంగా పాటించాలి



సెలవులను పాటించని ప్రైవేట్ స్కూల్ కళాశాల పైన జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి..

ప్రైవేట్ స్కూల్ ఞ కళాశాలల ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు జరిగే శ్రమ దోపిడీని వెంటనే అరికట్టాలి..

(ఏ. ఐ ,ఎస్, బి) జిల్లా అధ్యక్షలు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాతి సెలవులను ఈ నెల 10 తేది నుంచి 16 తేది వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూల్ల యాజమాన్యలు కళాశాలల యాజమాన్యలు పాటించాలని లి(ఏ, ఐ, ఎస్, బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షలు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాతి సెలవులను పాటించడంతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులకు అధ్యాపకులకు జరిగే శ్రమ దోపిడీని అరికట్టాలని ఆయన అన్నారు. విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేట్ స్కూల్ కళాశాలలు పాటించాలని ఆయన అన్నారు. ట్రస్మా సంఘాం పేరుతో ఉండే కొన్ని ప్రైవేట్ స్కూల్ కళాశాలలు సంక్రాతి సెలవులను పాటించకుండా స్కూళ్లను కళాశాలలను నడపాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ సెలవులలో నడిపే స్కూళ్లపైన కళాశాలలపైన జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాలో విద్యాశాఖకు చెందిన కొంతమంది విద్యాశాఖ అధికారులు కొన్ని ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యలకు మద్దత్తుగా ఉండి మనుగడకు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ప్రైవేట్ స్కూళ్లలో కళాశాలలో ఉపాధ్యాయులకు అధ్యాపకులకు పీ.ఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ సెలవులను కచ్చితంగా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు వర్తింపచేయాలని ఆయన ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యలకు కళాశాలల యాజమాన్యలను ఆయన కోరారు. ప్రైవేట్ స్కూళ్లలో కళాశాలలో అర్హత కలిగిన ట్రైనింగ్ ఉపాధ్యాయులను అధ్యాపకులను ఉద్యోగులుగా తీసుకోవాలని పీ.ఎఫ్,ఈఎస్ఐ కచ్చితంగా కల్పించాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయులను అధ్యాపకులను గుర్తించి హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని వాటితో పాటు 5 లక్షల రూపాయల జీవిత బీమాను ప్రైవేట్ ఉపాధ్యాయులకు అధ్యాపకులకు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీక ప్రభుత్వ ఆసుపత్రి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విశ్వసనీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షణ్ణంగా పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు, తన స్వంత నిధులతో అందిస్తున్న యెన్నం హెల్త్ కిట్ ను మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం చికిత్స అందించే కేంద్రం మాత్రమే కాకుండా ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీకగా నిలవాలని అన్నారు. అందుకే ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధి, అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పు, ప్రత్యేక వైద్య విభాగాల విస్తరణతో పాటు తగిన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలు, సాధారణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులో నాణ్యమైన వైద్యం పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రభుత్వ అనుమతులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే అసలైన అభివృద్ధి అని, వైద్య రంగంలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలను నిర్ణయిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, హెచ్ ఓ డి డాక్టర్ మాధవి, స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తరహా కర్ణాటకలో కులవృత్తులు పునరుద్ధరణ చేయాలని స్వామీజీల పాదయాత్ర, పాల్గొన్న మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్









**మహబూబ్ నగర్. జనవరి 9. (అఖండ భూమి న్యూస్ ) :** కర్ణాటక రాష్ట్రంలో కులవృత్తుల పునరుద్ధరణ కోసం సేడం నుంచి బెంగళూరు వరకు ప్రణవానంద స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రలో భాగంగా జ్యావర్గి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...... తెలంగాణ తరహాలో కర్ణాటకలోనూ కులవృత్తులను పునరుద్ధరించాలని, సేడం నుంచి బెంగళూరు వరకు జరుగుతున్న పాదయాత్రకు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు తెలంగాణ ప్రాంతం కర్ణాటక మాదిరిగానే ఉండేదని, ఉద్యమం ద్వారా రాష్ట్రం సాధించుకున్న తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కులవృత్తుల పునరుద్ధరణ జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కులవృత్తులు నాశనమై, పరిస్థితి మళ్లీ మొదటి దశకు చేరిందని విమర్శించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కులవృత్తులను పట్టించుకోకపోవడంతో స్వామీజీలు పాదయాత్ర చేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల తెలంగాణ పాలనలో వ్యవసాయం, కులవృత్తుల పునరుద్ధరణ వల్లే రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని, హైదరాబాద్ అభివృద్ధి అమెరికాను తలపించే విధంగా సాగిందని కొనియాడారు. తెలంగాణ మాదిరిగా కర్ణాటకలోనూ కులవృత్తులకు పునరుద్ధరణ చేసి, నీరా ఉత్పత్తులు, వైన్ షాపుల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని, కర్ణాటక అసెంబ్లీలో నారాయణ గురు విగ్రహం ప్రతిష్ఠాపన చేయాలని డిమాండ్ చేశారు.నారాయణ గురు ట్రస్ట్కు 500 కోట్ల రూపాయలు ఇస్తామని కర్ణాటక ప్రభుత్వం జీవో జారీ చేసినా వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఒకప్పుడు హైదరాబాద్ రాష్ట్రంలో భాగమైన కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని ఏడు జిల్లాలు (కలబుర్గి, బీదర్, రాయచూరు, యాద్గిర్, కొప్పల్, బళ్లారి, విజయనగర) రోడ్లు, డ్రైనేజీ, అభివృద్ధి రంగాల్లో అన్యాయానికి గురవుతున్నాయని, సరైన నిధులు, సౌకర్యాలు ఇవ్వకపోవడం గమనార్హమని ఆరోపించారు. కల్యాణ కర్ణాటక అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, లేకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమం చేసి డిమాండ్లు సాధించుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రణవానంద స్వామి, మాజీ ఎమ్మెల్యే మల్లికార్జున్ ఖూబా, సంతోష్ గుత్తేదార్, బాలరాజు గుత్తేదార్, ఉప్పర భగీరథ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 9 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందని, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా, త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి కేజీబీవీ ఆవరణలో నిర్మిస్తున్న పెండింగ్లో ఉన్న సంపు నిర్మాణ పనులను పరిశీలించి ఆరా తీశారు. సంపు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ సందర్భనలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మ , తహసిల్దార్ విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డు అధికారులు సంక్షమానికి జిల్లా పోలీసు శాఖ అండ



**మహబూబ్ నగర్. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** హెూంగార్డు అధికారుల సంక్షమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం హెూంగార్డ్ అధికారుల సంక్షమ నిధుల నుండి ఎం.డి. రఫియుద్దీన్ ఎ+ూ 468 గారి భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ. 10,000/- మరియు బి.కంకి రెడ్డి ఎ+ూ 629 కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ. 10,000/- . ఈ రెండు వైద్య రీయింబర్స్మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హెూంగార్డు అధికారుల సంక్షమం పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ూా= అదనపు ఎస్పీ సురేష్ కుమార్, =× లు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో సర్పంచ్ ప్రారంభించిన ఉపాధి హామీ పనులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 9 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పనులను గ్రామ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ ఈజీఎస్ పనులకు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించి పేరు నమోదు చేసుకొని పనులకు వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నూతన జిపి పాలకవర్గం ప్రతినిధులతో పాటు గ్రామ కూలీలు పాల్గొన్నారు.

## బొల్లవరం గ్రామంలో ఆరు లక్షల వ్యయంతో మూడు మినీ గోకులం షెడ్లు ఎమ్మెల్యే ప్రారంభం

రైతుల సంక్షమం... కూటమి ప్రభుత్వం ధ్యేయం... గిత్త. జయసూర్య ఎమ్మెల్యే నందికొట్కూరు.



**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన మినీ గోకులం షెడ్డులను శుక్రవారం ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. గ్రామంలో పశుపోషణను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ ఉపాధి కల్పన లక్ష్యంగా రూ. 6 లక్షల నిధులతో మూడు మినీ గోకులం షెడ్డులను ఏర్పాటు చేశారు. ఈ షెడ్డులు రైతులకు, పశుపాలకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా మారిందని, ప్రభుత్వ పథకాల ద్వారా మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, నందికొట్కూరు టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జనసేన నాయకులు నల్లమల్ల రవికుమార్ , ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు

సంక్రాంతి కానుకగాను దుస్తులు పంపిణీ కార్యక్రమం చేసిన మురళిరాజు







**ప్రత్తిపాడు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** గొరంపేట గ్రామపంచాయతీ గొశీది గ్రామంలో సంక్రాంతి కానుక పేరుతో సుమారు 100 మంది గిరిజన మహిళలు కు చీరలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో గొరంపేట గ్రామ సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు శంఖవరం మాజీ జడ్పీటీసీ ఈగల అప్పారావు గొరంపేట ఎంపీటీసీ వైస్సార్సీపీ నాయకులు దేవుళ్ళు బౌవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ బొల్లు నాగేశ్వరరావు నానిపల్లి వెంకన్న వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## నందికొట్కూరులో ఘనంగా 138 వ జవ్వాజి సుంకన్న గౌడ్ జయంతి వేడుకలు

కలియుగ దాన కర్ణుడు జవ్వాజి సుంకన్న గౌడ్....

ఎమ్మెల్యే గిత్త. జయసూర్య.....




**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్లో నిర్వహించిన శ్రీ జువ్వాజి సుంకన్న గౌడ్ జయంతి వేడుకల్లో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సుంకన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ దాన కర్ణుడు అంటూ సుంకన్న గౌడ్ సమాజ సేవలో చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే జయసూర్య తెలిపారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖులు



**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శుక్రవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిచి 2026 నూతన ఆంగ్ల నామ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన శ్రీప్రధమనందీశ్వర దేవస్థానం పాలక మండలి చైర్మన్ సి. వెంకట చలం బాబు, పాలకమండలి సభ్యులు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి డైరెక్టర్ జిల్లెల్ల శ్రీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి. జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల పార్లమెంట్ జనసేన ఇంచార్జి భవనాసి శ్రీనివాసులు ( భవనాసి వాసు), సీనియర్ న్యాయవాది, మాజీ సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. శంకరయ్య.మూలమఠం శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పసుపులేటి నారాయణ, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పులి కొండన్న, నంద్యాల మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున గుప్తా, ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా నాయకులు భవనాసి మహేష్, మారం. వినయ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, చక్రధర్, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులశీశ్వరరెడ్డి, బి ఎస్ ఎన్ ఎన్ సలహా కమిటీ మెంబర్ పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరిస్థానని ఆమె హామీ ఇచ్చారు.

## ఏజెన్సీ యువత క్రీడలకు చేయూత

అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌కు కంబాల శ్రీనివాసరావు రూ.50 వేల విరాళం



**గోకవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026కు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ టోర్నమెంట్ ఈ నెల 9వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఏజెన్సీ ప్రాంతంలోని 12 మండలాలకు చెందిన జట్లతో ఘనంగా నిర్వహించనున్నారు. అడ్డతీగల గ్రామానికి చెందిన యువకులు కడబాల సుధా ఆధ్వర్యంలో గోకవరం సీఎండీ కార్యాలయానికి వెళ్లి కంబాల శ్రీనివాసరావును కలిసి, సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏడాది గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఏజెన్సీ స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న టోర్నమెంట్‌కు సహకారం అందించాలని కోరారు. యువకుల అభ్యర్థనకు స్పందించిన కంబాల శ్రీనివాసరావు టోర్నమెంట్ నిర్వహణకు వెంటనే రూ.50 వేల నగదు సహాయం అందజేశారు. అంతేకాకుండా ఫైనల్ మ్యాచ్ సందర్భంగా విజేతలు, పాల్గొనే విద్యార్థులకు ప్రైజ్ మనీ కూడా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఏజెన్సీ యువత క్రీడల్లో రాణించాలంటే ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ వెంకన్న దొర, కర్రి మణికంఠతో పాటు యువకులు బాలయోగి, ప్రసాద్, రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. యువత క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఈ కార్యక్రమానికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగమునికి ఘనంగా సన్మానం చేసిన గోనెగండ్ల సిఐ.ఎన్.చంద్రబాబు



**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు పట్టణంలోని, తన కార్యాలయంలో ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని కి గోనెగండ్ల సీఐ-ఎన్.చంద్రబాబు, ఏఎస్ఐ- భాస్కర్, అడ్వకేట్ నవీన్, తదితరులు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, తీపి గుర్తులుగా స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.నాగముని మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాకు ఇంత అభిమానిస్తున్న పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకురాలు

చంద్రబాబు ప్రజలు, రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, జగన్ దుష్ప్రచారాన్ని నమ్ముకున్నారు : పద్మావతి





**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి చెందిన వైసీపీ మహిళా నాయకురాలు, స్థానిక రామాలయం కమిటీ మాజీ మెంబర్ ఆలపాటి పద్మావతి కుటుంబంతో సహా శుక్రవారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీ గూటికి చేరిన అనంతరం ఆమె మాట్లాడారు. వైసీపీని నమ్ముకున్నవారికి నయవంచనే మిగులుతుందని, అందుకు తానే ఉదాహరణని, ప్రజలతో పాటు తమ కుటుంబానికి, తనను నమ్మిన కార్యకర్తలకు ఆ పార్టీ తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రం కోసం, ప్రజాసంక్షమం కోసం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడుతుంటే జగన్ మాత్రం దుష్ప్రచారాన్నే నమ్ముకున్నాడని పద్మావతి తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,మురుకొండ మల్లిబాబు ,తనుభొద్ధి హరిబాబుల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భూమి దిన పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్



**పుల్లల చెరువు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలో అఖండ భూమి దిన పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ ఈ సందర్భంగా పోట్ల గోవింద్ మాట్లాడుతూ, అఖండ భూమి పత్రిక పత్రికా రంగంలో తనదైన శైలితో ముందుకు సాగుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేయడంలో అఖండ భూమి కీలక పాత్ర పోషిస్తోందన్నారు.సమాజంలో మార్పు తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్న ఆయన, నిజాయితీగా, నిష్పక్షపాతంగా కథనాలు ప్రచురిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న అఖండ భూమి పత్రిక భవిష్యత్తులో మరింత ఎత్తులకు చేరాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రికగా అఖండ భూమి కొనసాగాలని ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కయ్య, తెలుగు యువత గ్రామ అధ్యక్షులు మేడికొండ రామారావు, ముటుకుల సొసైటీ డైరెక్టర్ గద్దె వెంకటేశ్వర్లు, ఐటివరం గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సోమేపల్లి సుబ్బారావు, పత్రిక విలేకరులు పాల్గొన్నారు. అనంతరం క్యాలండర్ రూపకల్పనను అందరూ ప్రశంసించారు..

## ఏళ్లు గడిచిన నిర్మాణానికి నోచుకోని ప్రధాన రహదారి

తామరపల్లి పరిధిలో నుండి ఇందుకూరుపేట రోడ్డు వేయించాలని ప్రజల ఆవేదన

**రంపచోడవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి గత సంవత్సరాలుగా నిర్మాణానికి నోచుకోకుండా దురవస్థలో ఉంది. రంపచోడవరం నుంచి గోకవరం వెళ్లే ప్రధాన రహదారికి మధ్యలో ఉండే ఈ మార్గం, నర్సాపురం నుంచి కన్నావరం, బూరుగుబంద, కొత్తవీధి మీదుగా ఇందుకూరుపేట ప్రధాన రహదారికి కలుస్తుంది. అయితే ప్రస్తుతం ఈ రహదారి పూర్తిగా కంకర రాళ్లతో, గోతులతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ రోడ్డు పరిధిలోని గ్రామాలకు వైద్య అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా గర్భిణీ మహిళలు, అనారోగ్యానికి గురైన వారిని చికిత్స నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించాలంటే సరైన రహదారి లేక ప్రయాణం అత్యంత కష్టతరంగా మారుతోంది. గోతులు, రాళ్లతో నిండిన మార్గంలో అంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొంది. రోడ్డు సరిగా లేకపోవడం వల్ల రోజువారీ ప్రయాణాలు, విద్యార్థుల రాకపోకలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా తీవ్రంగా ప్రభావితమవుతోందని స్థానికులు వాపోతున్నారు. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిని తక్షణమే నిర్మిస్తే గ్రామాల



మధ్య ప్రయాణం సులభమవడంతో పాటు, వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ పరిస్థితులు తప్పుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కనుక సంబంధిత ప్రజాప్రతినిధులు,



అధికారులు స్పందించి తామరపల్లి పరిధిలో నుండి ఇందుకూరుపేట ప్రధాన రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గత వైసీపీ పాలనలో రూ. 5 వేల వాలంటీర్ జాబ్ తో నిరుద్యోగులను మోసం చేశారు



రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు పనిచేస్తున్నారు....

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలోని మెగా జాబ్ మేళాకు విశేష స్పందన....

**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని, డిగ్రీ, పీజీలాంటి ఉన్నత చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు కేవలం రూ. 5 వేల గౌరవ వేతనం గల సచివాలయ వాలంటరీలు ఇచ్చి చేతులు దులుపుకొని మోసం చేశానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల శ్రీ రామకృష్ణ పీ జీ కళాశాల ఆవరణలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను తరిమికొట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని, రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఈ రెండేళ్ల కాలంలోనే సీఎం చంద్రబాబుపై నమ్మకంతో బహుళజాతి కంపెనీలు, బడా పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతూ లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, వారి పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చి కొన్ని పరిశ్రమలు కూడా ప్రారంభించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాను రాష్ట్ర యూత్ నాయకురాలుగా ఉన్న సమయంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని ఎన్నో ఉద్యమాలు చేశానని గుర్తు చేసుకున్నారు. తాను పార్లమెంట్ పరిధిలో ఎక్కడికి వెళ్లినా అక్కా ఉద్యోగం కావాలి, యువత తల్లిదండ్రులు అమ్మా మా అబ్బాయికి ఏ దైన ఉద్యోగం ఇప్పించు అని అడుగుతున్నారు. అందరికి ప్రభుత్వ ఉద్యోగం సాధ్యం కాదు కాబట్టి దేశంలోనే పేరున్న ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి నంద్యాలలో నా యువతీ, యువకుల కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఇక్కడికి వచ్చిన కంపెనీ ప్రతినిధులు జాబ్ మేళాకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం చూపే బాధ్యత తీసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. తాను మొదట జాబ్ చేశానని, నా నెల జీతం రూ. 14,640 వేలు అని ఆమె గుర్తు చేసుకున్నారు. అమ్మా నాన్నలను కష్టపెట్టవద్దని, స్థానికంగానే అనుకోకుండా ఎక్కడ ఉద్యోగం వచ్చినా వెళ్లి కష్టపడి పనిచేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నా నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్థానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన దిగ్గజ కంపెనీలు టెక్ మహేంద్ర, టాటా ఎలక్ట్రానిక్, ఏ యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీ స్ తదితర 18 కంపెనీలు 800 జాబ్ లు కల్పించేలా ఆయా కంపెనీల ప్రతినిధుల బృందాలు నంద్యాల నిరుద్యోగ యువత నుంచి బయోడేటా తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ స్పెస్ టెక్నో సి ఈ ఓ సుధీర్ అన్నే, వికాస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లాచా రావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎం. ఇంతియాజ్ అహమ్మద్, డైరెచర్ అకాడమీక్ ఓవర్చస్ రిట్ పుట్ ప్రతినిధి సంతోష్ కేసన, టీ ఈ జి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ సుధీర్, శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల డైరెక్టర్ ప్రగతి, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బనగానపల్లె అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి బి వి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో సంక్రాంతి సందడి ముందే వచ్చింది

**చర్ల, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో సంక్రాతి సందర్భంగా సంక్రాంతి పండుగని, పాత సాంప్రదాయాలను పిల్లలకి వివరిస్తూ ప్రదర్శనగా చూపారు. సంక్రాంతి తెలుగువారి అతిపెద్ద పండుగ,ఇది పంట కోత తర్వాత వచ్చే సంబరం,చెడును వదిలి మంచిని ఆహ్వానించేందుకు జరుపుకుంటారు అని ఇది భోగి, మకర సంక్రాంతి, కనుమ అని మూడు రోజులు వైభవంగా జరుపుకుంటామని సంక్రాంతి అంటే భోగి మంటలు,ముగ్గులు, గొబ్బెమ్మలు,గంగిరెద్దుల ఆటలు, పతంగులు,పిండివంటలు, కోడిపందాలతో ఇళ్లు ఊర్లు కళకళ లాడుతాయి అని,సంక్రాంతి అభివృద్ధికి సూచన అని కొత్త పంటలు ధాన్యాలు, పిండివంటలతో అందరి ఇళ్ళు సమృద్ధిగా ఉంటాయి అని, సంక్రాంతికి రైతులకి పశు పక్షదులకు కృతజ్ఞతలు తెలపాలి అని సంస్థ డైరెక్టర్ లిఖిత విద్యార్థులకు వివరించారు.అంతేకాకుండా పండుగ వాతావరణాన్ని పాఠశాల ప్రాంగణంలో ఇంత బాగా రూపొందించిన ఉపాధ్యాయులను, ఆయాని ప్రశంసించారు.సంస్థకి వీరి సహకారం ఎంతో ఆనందం అని ఈ కార్యక్రమం టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో



మిగిలిన వారి సహకారంతో సూపర్ గా జరిగింది. అని,విద్యార్థులు బాగా ఉత్సాహంతో భోగి మంటచుట్టు చేరి ఆడి పాడి,ముగ్గుల,గాలి పటాల పోటీల్లో పాల్గొన్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరి టీచర్ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి భోగి రోజు ఉదయాన్నే నలుగుపిండితో తైలభ్యంగాణ స్నానాలు చెయ్యాలని చెడుని వదిలి మంచి వైపు మన ఆలోచన ఉండాలని ఎలనైతే భోగి మంటల్లో పాత సామాను దహింపచేస్తామో అలా అని వివరించారు.చంద్రకళ టీచర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి



ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభం అని,పిల్లలకి భోగి పళ్ళు పోసి ఆశీర్వదిస్తారని రైతులు కూడా ధాన్యపు రాశులతో ఎంతో సంతోషంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. పాఠశాల ఆవరణలో ఆనందంగా పాలు పొంగించి పరవణ్ణం వండి పండుగని అందరి మధ్య వేడుకగా నిర్వహించారు.గొమ్ముగూడెం విద్యార్థి మనివరుణ్ హరిదాసు వేషంలో అందర్ని అలరించాడు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## "నైపుణ్య కోర్సులతోనే విద్యార్థుల భవిష్యత్తు"ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఎమ్మెల్యే కళాశాలకు వచ్చిన ప్రతిసారి కళాశాల రూపురేఖలు మారుతున్నాయి

చదువు విలువ తెలుసు కాబట్టే సౌకర్యాలు కల్పించడంలో ముందుంటున్నారు విద్యార్థులు

**మహబూబ్ నగర్. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ?310 లక్షల వ్యయంతో ు+దీ×జు నిధులతో నూతనంగా నిర్మించిన ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నన్ను ఎమ్మెల్యేగా చేసింది భగవంతుడే మీ కోసమే ఈ బాధ్యత ఇచ్చారు" అని అన్నారు. ఈ కళాశాల విద్యార్థులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులు నైపుణ్యాధారిత విద్యను పొందుతూ ఉపాధి అవకాశాలను విస్తరించుకునే అవకాశం ఈ కళాశాల ద్వారా లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధారణ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు అత్యంత అవసరమని, అందుకే ప్రభుత్వం ఒకేషనల్ విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని స్పష్టం చేశారు. ఈ కళాశాలలో అందించనున్న కోర్సులు విద్యార్థులను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అందిస్తాయని అన్నారు. విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ పరికరాలు, ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు కలిగిన ఒకేషనల్ కళాశాలగా దీనిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నైపుణ్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మరింతగా ఉంటాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి కూడా అనేక మంది విద్యార్థులు ఈ









కళాశాలలో చదువుకోవడానికి వస్తున్నారని, ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మీరు కోహినూర్ వజ్రాలుగా మారుతారు అని విద్యార్థులను ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ కళాశాల మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోయిన సమయం తిరిగి రాదని హితవు పలికారు ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, "ఎమ్మెల్యే కళాశాలకు వచ్చిన ప్రతిసారి కళాశాల రూపురేఖలు మారుతున్నాయి. చదువు విలువ తెలుసు కాబట్టే మాకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ముందుంటున్నారు" అని పేర్కొంటూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. మంచిగా చదువుకుని కళాశాల పేరు నిలబెట్టుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వర్గీయ జవ్వాజీ. సుంకన్న గౌడ్ జయంతి వేడుకలు

**నందికొట్కూరు జనవరి 9(అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థల దాత కీర్తిశేషులు శ్రీ జువ్వాజి సుంకన్న గౌడ్ గారి జయంతి వేడుకలు వైస్ ప్రిన్సిపల్ శ్రీ పి రవి గారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ఎఫ్ ఎ సి ప్రిన్సిపల్ శ్రీ కే రంగముని గారు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జువ్వాజి సుంకన్న గౌడ్ గారి ముని మనవడు కుమారస్వామి గౌడ్ గారు హాజరయ్యారు. కార్యక్రమానికి ఇంకా శ్రీకాంత్ గౌడ్ గారు, శ్రీనివాసులు గౌడ్ గారు మరియు వారి బంధుమిత్రులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు వారి వంశస్థులు అందరూ కలిసి జువ్వాజి సుంకన్న గౌడ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ మా ముత్తాత జువ్వాజి సుంకన్న గౌడ్ గారు చాలా దాతృతపు గుణం కలిగిన వారు ఆయన నందికొట్కూరు గ్రామపంచాయతీకి ప్రధమ సర్పంచ్ గా పనిచేశారు. 12 వందల ఎకరాల భూములు ఉండేవని అందులో ఎక్కువ భాగం భూములను దానం చేశారు. ప్రస్తుతం



ఉన్న మున్సిపాలిటీ కార్యాలయాలు, కూరగాయల మార్కెట్ సముదాయము, జై కిసాన్ పార్కు, మెయిన్ రోడ్డు కు ఉండే వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానము, గాంధీ మెమోరియల్ హై స్కూలు, బాలికల ఉన్నత పాఠశాల ఇలా ఎన్నో సౌకర్యాల కోసం భూమి దానం చేశారన్నారు. జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ గారు మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు వారి వెంట వచ్చిన సహాయకులకు భోజన సౌకర్యము ఏర్పాటు చేయడం, శ్రీశైలం కి దూర ప్రాంతాలు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి పాదయాత్రగా వచ్చేటువంటి వేలమంది భక్తులకి భోజన మరియు ఇతర సౌకర్యాలు కల్పించడం, ఎవరైనా చనిపోతే డెడ్ బాడీలకు ఫ్రీజర్ బాక్సులు జువాజీ సుంకన్న గౌడ్ సేవా సమితి వైకుంఠ రథం నాలుగు ఐదు వాహనాలు ఏర్పాటుచేసి అనేక రకాలుగా సమాజానికి సేవలు అందిస్తున్నామని తెలిపారు. కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ శ్రీ కే రంగముని గారు, వైస్ ప్రిన్సిపల్ శ్రీ రవి గారు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బి పరిమళ దేవి గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ రఘుపతి రెడ్డి గారు, ఆంగ్ల ఉపన్యాసకులు శ్రీ సి భాస్కర్ గారు హిందీ అధ్యాపకులు శ్రీ కే ఖాజా హుస్సేన్ గారు జువ్వాజి సుంకన్న గౌడ్ గారి దాతృత్వపు గుణాన్ని, సేవా కార్యక్రమాలను ఎంతగానో కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# ట్రైబల్ వెల్ఫేర్ అధికారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



ఏటిడబ్ల్యూ కృష్ణమోహన్‌పై చర్యలు తీసుకోకపోతే

ఉద్యమం ఆదివాసి సంక్షమ పరిషత్ హెచ్చరిక

**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా అడ్డతీగల మండల పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల వార్డెన్లు, హెడ్మాస్టర్లను మానసికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఏటిడబ్ల్యూ కృష్ణమోహన్‌పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి సంక్షమ పరిషత్ డిమాండ్ చేసింది. శుక్రవారం అడ్డతీగల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ డిమాండ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా బాలికల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల డిప్యూటీ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులను ఏటిడబ్ల్యూ కృష్ణమోహన్ మానసికంగా వేధిస్తూ, అనవసర ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలకు రక్షణ కల్పించాల్సిన అధికారే భక్షకుడిగా మారడం దురదృష్టకరమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.మెనూ సక్రమంగా అమలు చేస్తే డబ్బులు మిగలవని, అన్ని నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదని ఏటిడబ్ల్యూ స్వయంగా ఒత్తిడి తెస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇది అమాయక ఆదివాసి విద్యార్థుల కడుపు కొట్టడమేనని, డబ్బులు మిగిల్చాలనే ఉద్దేశంతో వార్డెన్లపై ఒత్తిడి తెస్తున్న అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏటిడబ్ల్యూ కార్యాలయంలో ప్రభుత్వానికి సంబంధం లేని ప్రైవేటు వ్యక్తిని నియమించి, మాన్యువల్ డైట్ బిల్లులు తెప్పించి, ఆన్‌లైన్‌లో తనకు నచ్చిన విధంగా ఎంట్రీలు చేయిస్తున్నట్టు ఆరోపించారు. ఆదివాసి మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, బాలికల పాఠశాలల్లో టాయిలెట్ల మరమ్మత్తుల గురించి అడిగితే ట్రైబల్ పిల్లలకు టాయిలెట్లు ఎందుకంటూ అవమానకరంగా మాట్లాడటం అత్యంత ఖండనీయమని అన్నారు. అడ్డతీగల ఏటిడబ్ల్యూ పరిధిలో మొత్తం 34 ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు ఉండగా, సరైన పర్యవేక్షణ లేకుండా విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని హాస్టల్ నిధులను దోచుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇలాంటి అధికారుల వల్ల ఆదివాసి విద్యాసంస్థలు అభివృద్ధికి నోచుకోవని, కాబట్టి వెంటనే ఏటిడబ్ల్యూ కృష్ణమోహన్‌ను సస్పెండ్ చేసి, ఆయనపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీత ప్రసాద్, మండల నాయకురాలు, పారా లీగల్ వాలంటీర్ అరుణకుమారి, బల్లెం గంగాభవాని, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కోట్ల

**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** డోన్ మండలంలోని ఓబులాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభశీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యమని, ఈ వాటర్ ప్లాంట్ ద్వారా ఓబులాపురం గ్రామస్తుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింతగా చేపడతామని పేర్కొన్నారు. అలాగే మండలంలోని ఓబులాపురం గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రూ.60 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో రహదారులు మరియు డ్రైనేజ్ సదుపాయాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. ఓబులాపురం గ్రామంలో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు మరియు కల్వర్టు వల్ల రాకపోకలకు సౌలభ్యం కలగడమే కాకుండా వర్షాకాలంలో నీటి సమస్యలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి









పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డోన్ నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అభినందించారు డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చురుకుగా సేవలందించిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త, ప్రశంస పత్రాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లడం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల ప్రధాన బాధ్యత అని తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

వికసిత భారత్ జీ రామ్ జీ బిల్లును తక్షణమే రద్దు చేయాలి....

గ్రామీణ పేదల హక్కులను కాపాడాలి....

సిపిఎం మండల కార్యదర్శి గుండు డిమాండ్...



**మోత్కూర్ జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులను కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో వలసలను నివారించి, స్థానికంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ వామపక్షలు చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2005లో నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో, వామపక్షల మద్దతుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆ పథకంతో గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజుల పని కల్పించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుందని అన్నారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ, ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్య సైతం తగ్గిస్తూ, అనేక ఆంక్షలు విధించారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టి, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు భరించేవని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన జి రాంజీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు భరించాల్సిన పరిస్థితి రావడం వలన, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతూ ఉంటే, రాష్ట్రాలపై అదనపు భారాలు మోపుతూ, ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారు చేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి, వికసిత భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్ గారి అండ్ అజివిక మిషన్ గ్రామీణ్ 2025 (విబి జి రామ్ జి) గా మార్చి బిల్లును పార్లమెంట్లో చర్చ లేకుండానే, ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కి, ప్రతిపక్షలకు మాట్లాడే సమయం ఇవ్వకుండా ఆమోదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ పేరును భరించలేని శక్తులే ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఉపాధి హక్కు రక్షణ కోసం ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు....



# వరి సాగులో ముందంజలో ఉన్న తెలంగాణ

**ఆలేరు జనవరి 9. (అఖండభూమి న్యూస్):** భారతదేశంలో 2014, 15 సంవత్సరం నుండి 2024, 25 వరకు వరి సాగు ఉత్పత్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు విడుదల చేశారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో ఘననీయంగా వరి సాగు పెరిగిందని వ్యవసాయ శాఖ తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో ం240 %, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోం80%, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోం25 శాతం, తమిళనాడు రాష్ట్రంలోం20%, పంజాబ్ రాష్ట్రంలోం12 శాతం వరి సాగు పెరిగిందని గణాంకాలు విడుదల చేసింది. మణిపూర్ రాష్ట్రంలో -20%, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో -13%, అస్సాం రాష్ట్రంలో -12 %, కర్ణాటక రాష్ట్రంలో -11%, ఒడిశా రాష్ట్రంలో -ఎనిమిది శాతం ఉత్పత్తులు తగ్గినట్లు ప్రకటించింది....

# చెముడులంక నేతాజీ స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు.





**ఆలమూరు, జనవరి 9(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి, దీనిలో భాగంగా విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో టి. సత్య(చొప్పెల్ల)మొదటి బహుమతి,టి. అచ్యుత(మూలస్థానం)రెండవ బహుమతి,ఎన్ దేవి(చెముడులంక) మూడవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి యొక్క గొప్పతనం గురించి చెప్పారు. దీనిలో భాగంగా నాటకాలు, డాన్స్ ప్రోగ్రామ్స్ ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాస్టార్లు స్వామి,రాజశేఖర్,వెంకట్,సూరిబాబు, టీచర్లు పోలావతి,భవాని,జగదీశ్వరీ,లలిత,కుమారి మేడమ్స్ పాల్గొన్నారు.

# జీవీకే అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విద్యార్థులతో కలిసి సంప్రదాయాలకు పునర్జీవం






**రంపచోడవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలోని జీవీకే అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని--విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. నేటి తరానికి తెలుగువారి సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే లక్ష్యంతో స్కూల్ కరస్పాండెంట్ భావన్నారాయణ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగకు సంబంధించిన సంప్రదాయ వస్త్రధారణ, పండుగ వంటకాలు, ముగ్గులు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు సంప్రదాయ నృత్యాలు, పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ సిబ్బంది, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా, మండల కార్యవర్గ ప్రతినిధులు, సభ్యులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం, కమిటీ సభ్యులు మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే తెలుగువారి పండుగల సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాంస్కృతిక విలువలను బాలలలో పెంపొందించే ఈ తరహా వేడుకలు భవిష్యత్ తరానికి దిశానిర్దేశకంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి సమన్వయం చేశారు.ద

# శ్రీకృష్ణుడిగా శ్రీనివాసుడు

పెరుగు చిలికి వెన్న నైవేద్యం పెట్టి

భక్తి పారవశ్యంలో భక్తజనం

కోలాహలంగా పెరుగు చిలికే కార్యక్రమం

భజనలు కీర్తనలతో మారుమోగిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం





**సూర్యాపేట, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పెరుగు చిలికే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెరుగు చిలికి వెన్నను తీసి స్వామివారికి నివేదించారు. దేవాలయ మండపమును వ్రేపల్లె గ్రామముగా సుందరంగా అలంకరించి ఒక పల్లెటూరు వాతావరణం గా తయారు చేశారు ఇందులో ఒక ఎడ్ల బండి ఆవు దూడ మరియు ఉట్లు వేలాడదీసి చూడముచ్చటగా అలంకరించారు భక్తజన సందోహం తండోపతండములుగా స్వామి వారిని దర్శించి భజనలు కీర్తనలతో స్వామివారిని కొనియాడి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. భక్తులందరికీ వెన్న ప్రసాదం అందజేశారు ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలచార్యులు మరియు సంకర్షణ ఆచార్యులు శ్రీహరిచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు విశేష దర్శనాన్ని కలిగించారు. ఆండాళ్ గోష్ఠి, గోవింద మాల భక్తబృందం పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

# సూర్యాపేటలో భారీ చోరీ



**సూర్యాపేట, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డు చింతల చెరువు ప్రాంతంలో గల శ్రీ రామాంజనేయ కిరాణా షాపులో గురువారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. షాపు యజమాని రెగట్టి రాజేష్ రాత్రి 8:30 గంటలకు దుకాణం మూసి వెళ్లగా, గుర్తుతెలియని దుండగులు గేటు పైనుంచి లోపలికి ప్రవేశించారు. తలుపు గడియ విరగ్గొట్టి లోపలికి వెళ్లిన దొంగలు, కౌంటర్‌లోని నగదుతో పాటు వెనుక గదిలోని సూట్‌కేసులో భద్రపరిచిన 12 గ్రాముల బంగారం, 30 తులాల వెండి కడియాలు, మరియు 50 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. ఈరోజు ఉదయం 6 గంటలకు షాపు తెరిచి చూడటంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# గంజాయి కేసు ను ఎక్సైజ్ సీఐ గోప్యంగా ఉంచడంలో అంతర్యమేంటి

-గంజాయి పట్టివేత పై సమాచారం ఎందుకు ఇవ్వలేదు..?

-కేసు ఉన్న మధ్యాహ్నం నుంచి కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ ఎందుకు లేరు..?

-విలేకరుల ఎదుటే సమాచారం ఇవ్వకుండానే నిందితుల రిమాండ్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో నిషేధిత గంజాయిని ఎక్సైజ్ కానిస్టేబుళ్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఇప్పటివరకు పత్రిక ప్రకటన జారీ చేయకుండా ఎక్సైజ్ సీఐ అంజిత్ రావు గోప్యంగా ఉంచడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పెర్కిట్ వద్ద గురువారం గంజాయి పట్టుకున్నట్లు సమాచారం అందడంతో విలేకరులు ఎక్సైజ్ కార్యాలయానికి మధ్యాహ్నం ఒంటిగంటకు వెళ్లారు. అయితే అక్కడి సిబ్బంది ఎక్సైజ్ సీఐ భోజనం చేయడానికి వెళ్ళినందున మధ్యాహ్నం రెండున్నర గంటలకు వస్తారని సమాచారం ఇచ్చారు. జర్నలిస్టులు సాయంత్రం ఐదు గంటల వరకు వేచి ఉన్న ఎక్సైజ్ సీఐ కార్యాలయానికి రాలేదు. ఎక్సైజ్ సీఐ రాకపోవడంతో ఆర్మూర్ ఎస్సై, బాల్కొండ ఎస్సైలు కేసు నమోదు చేసి పంచనామ పూర్తి చేశారు. గంజాయిని పట్టుకున్న వివరాలు ఇవ్వవలసిందిగా ఎక్సైజ్ ఎస్సైలు, కానిస్టేబుల్ లను కోరగా సీఐ వస్తారనీ చెబుతూనే కోర్టులో నలుగురిని హాజరు పర్చాల్సి ఉన్నందున వివరాలు చెప్పలేదు. సాయంత్రం 5 గంటలు అవుతున్న ఎక్సైజ్ సీఐ రాకపోవడంతో ఇద్దరూ ఎస్సైలు, కానిస్టేబులు హడావిడిగా గంజాయితో పట్టుబడ్డ నలుగురిని వాహనంలో తీసుకెళ్లారు. వాస్తవానికి 1200 గ్రాముల గంజాయి పట్టుబడినందున ఎక్సైజ్ సీఐ స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చి వివరాలు చెప్పాలి. అయితే విలేకరులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పట్టుబడిన గంజాయి విలువ తెలుపకుండా గోప్యంగా నలుగురిని రిమాండ్ చేశారు.

## మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణపు

# పనులకు పరిశీలించిన ఎమ్మెల్యే





**హన్వాడ. జనవరి 9. (అఖండ భూమి న్యూస్ ) :**మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కేంద్రంలో ఉన్న బాలాజీ కొండపై నిర్మిస్తున్న మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణ పనులను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా, నిర్మాణ పనుల పురోగతిని, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన నిర్మాణంతో పాటు, నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. బాలాజీ కొండపై ఏర్పాటు చేస్తున్న ఈ మల్టీ పర్పస్ షెడ్ పూర్తయితే, అబశ్రీశ్రీహన్వాడ మండలం లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు . హన్వాడ మండల అభివృద్ధిలో భాగంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గారు, వేద పండితుల ద్వారా వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వాదం స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, శాంతి భద్రతలతో ఉండాలని ఆయన స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సర్పంచులు ఇ.సుధాకర్, లింగం నాయక్, శ్రీను నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు సత్యం, నాయకులు దేవేందర్ , రఘుపతి రెడ్డి, మేకల శివ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## "సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -- జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎసు



**మహబూబ్ నగర్. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా రూరల్ ప్రాంతాలు, గ్రామాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్లు మొదలైన ప్రాంతాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్ఠం చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాల నివారణకు సంబంధించి పోలీస్ శాఖ జారీ చేసిన నియమాలు, సూచనలను గ్రామీణ ప్రజలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, తెలియని వాహనాలు లేదా అసాధారణ కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామీణ ప్రాంతాల్లో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు.

## ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాలోచన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆధునిక తెలంగాణ సాహిత్యంపై సమాలోచన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా దోమకొండ కోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెలుగులోకి వచ్చిన సాహిత్యం ప్రజల జీవన విధానాన్ని, వారి ఆలోచనలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాజంలో మార్పుకు దోహదపడుతూ, నూతన తరానికి స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. సాహిత్య సృష్టికర్తలు సామాజిక బాధ్యతతో రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాహిత్య ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను సాహితీ వేత్తలు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## చైనా మాంజాలు అమ్మిన కొన్న కఠిన చర్యలు:ఎస్ఐ గంగారాం




**బెల్లంపల్లి జనవరి 09(అఖండ భూమి న్యూస్):**రాబోవు సంక్రాంతి పండుగ దృష్టిలో ఉంచుకొని శుక్రవారం దేవాపూర్ ఎస్ఐ.గంగారాం గాలిపటాల షాపులను ఆకస్మిత తనిఖీ చేసారు.షాప్ ఓనర్స్ తో ముచటించారు.గాలిపటాల,మంజాలా అమ్మకాల మోసం అడిగి తెల్సుకున్నారు.

**అనంతరం అయన మాట్లాడుతూ..**

గాలిపటాలు ఎగరేయడం మన సంప్రదాయం.ఈ వేడుకలు ఆనందంగా జరగాలి కానీ,ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కలిగించరాదన్నారు.అలాగే చైనా మాంజా (సింథటిక్ లేదా నైలాన్ దారం,గాజు లేదా మెటల్ పూత పూసినది)అత్యంత ప్రమాదకరం కాబట్టి ఇది మనుషులకు (ముఖ్యంగా వాహనదారులకు గాయాలు, విద్యుత్ షాక్‌లు)పక్షులకు పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తుందన్నారు.పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 కింద చైనా మాంజా తయారీ,విక్రయం,నిల్వ,రవాణా అలాగే వినియోగం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ఈ నిషేధాన్ని ఉల్లంఘించినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.ఈ విషయంలో ఎటువంటి సడలింపు ఉండదన్నారు. పోలీసు శాఖ ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిందని అన్నారు.ఆకస్మిక తనిఖీలు,నిఘా,దాడులు నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు విజ్ఞప్తి సంప్రదాయ కాటన్ దారం(సాధారణ మాంజా) మాత్రమే వాడాలని, పిల్లలు గాలిపటాలు ఎగరేసేటప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలన్నారు. చైనా మాంజా విక్రయం లేదా నిల్వ గురించి సమాచారం ఉంటే,సమీప పోలీసు స్టేషన్‌కు లేదా 100 డయల్ చేసి తెలియజేయాలని అయన కోరారు.మీసమాచారం గోప్యంగా ఉంచబడుతుందని,సంక్రాంతి వేడుకలు సురక్షతంగా,ఆనందంగా జరపడానికి ప్రజలందరూ సహకరించాలని పోలీస్ శాఖ కోరుతుందన్నారు.

# 18న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 వసంతాల బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి



సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పిలుపు...

**భువనగిరి జనవరి 9. (అఖండభూమి న్యూస్):**జనవరి 18న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఖమ్మం బహిరంగ సభ సందర్భంగా ముద్రించిన గోడపత్రులను ఆయన నాయకతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం వేదికగా జనవరి 18న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించి ప్రజల కోసం పాటుపడిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ అగ్ర భాగంలో నిలిచి, అనేకమంది, అమరులు అయిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకారులను తరిమికొట్టి, లక్షల ఎకరాలు పేదలకు పంచి, పదివేల గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర సిపిఐ పార్టీది అని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి, నాటి యూపీఏ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో, ఉద్యమాలు నిర్వహించడంలో సిపిఐ పార్టీ నిరంతరం ముందుందని అన్నారు. గత 100 సంవత్సరాల నుండి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, సంక్షోభాలను తట్టుకొని, ప్రజల పక్షన నిలిచిన సిపిఐ పార్టీ జనవరి 18న ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తుందని చెప్పారు. ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలను సమీకరించేందుకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, నాయకులు తామర శోభన్ బాబు, సిపిఐ జిల్లాకు నాయకులు అన్నేమైన వెంకటేష్, వడ్లకొండ భరతమ్మ, భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు పల్లపు మల్లేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు....

### ఎక్సైజ్ సీఐ ఫోన్ లిఫ్ట్ చేస్తే ఒట్టు

గంజాయి పట్టుకున్న విషయం తెలుసుకున్న విలేకరులు ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి 4 గంటలు వేచి ఉన్న సీఐ అంజిత్ రావు మధ్యాహ్నం తర్వాత కార్యాలయానికి రాలేదు. వివరాలు తెలుసుకోవడానికి ఎక్సైజ్ సీఐ అంజిత్ రావుకు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేదు. గంజాయి పట్టివేత పై వివరాలు తెలుసుకోవడానికి అనేకసార్లు ప్రయత్నించిన అందుబాటులోకి రాలేదు. ఆర్మూర్ కు ఎక్సైజ్ సీఐ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఫోను లిఫ్ట్ చేయకపోవడం రివాజుగా మారింది. ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఫోన్ చేస్తే ఈ సారు లిఫ్ట్ చేయరు. వివరాలు తెలుసుకోవడానికి కార్యాలయానికి వెళ్తే అందుబాటులో ఉండరు. కాబట్టి ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జడ్చర్ల పోలీస్ స్టేషన్ కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు నగదు జరిమానా



**మహబూబ్ నగర్. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 10,000/- రూపాయలు నగదు జరిమానా విధిస్తూ రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ (ఎస్.సి/ఎస్.టి) కోర్టు, మహబూబ్‌నగర్ వారు శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడు పుంటికూర కరుణాకర్ రెడ్డి, తండ్రి శేఖర్ రెడ్డి, వృత్తి వ్యవసాయం, కుచూర్ గ్రామం, నవాబ్‌పేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, పక్కా సాక్ష్యుల సేకరణ, సాక్షులను సమయానికి కోర్టు ముందు హాజరుపరచడంలో పోలీస్ శాఖ మరియు న్యాయశాఖ అధికారులు కీలక పాత్ర పోషించారు. ఈ కేసులోఎ. రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్, జడ్చర్ల పి.ఎస్ ప్రాథమిక దర్యాప్తు నిర్వహించి కేసును బలమైన స్థాయిలో ముందుకు తీసుకువెళ్లారు. బి. కిషన్, ఎస్డీపీఓ, మహబూబ్‌నగర్ --- ద్వితీయ దర్యాప్తు అధికారి గా కేసును సమీక్షస్తూ మార్గనిర్దేశం చేశారు. టి.మహేష్, ఎస్డీపీఓ, మహబూబ్‌నగర్ --- తృతీయ దర్యాప్తు అధికారి గా కేసును కోర్టు దశ వరకు పర్యవేక్షంచారు. న్యాయ ప్రక్రియలో జె.హెచ్.రాజేశ్వర్, ప్రత్యేక ప్రజా అభియోగ అధికారి (ఎస్.సి/ఎస్.టి) కోర్టు), సుదర్శన్ రెడ్డి, ప్రజా అభియోగ అధికారి, జిల్లా సెషన్స్ కోర్టు,ఈ.కిరణ్ కుమార్ రెడ్డి, అదనపు ప్రజా అభియోగ అధికారి (ఇన్‌చార్జ్ ఎస్.సి/ఎస్.టి కోర్టు) వారు కేసును సమర్థవంతంగా వాదించి న్యాయం జరిగేలా కీలకంగా వ్యవహరించారు. కేసు దర్యాప్తు మరియు కోర్టు ప్రక్రియలో పి. వెంకటేశ్వర్లు, ఎస్డీపీఓ, మహబూబ్‌నగర్ కాలానుగుణంగా సూచనలు అందించి కేసు పురోగతిని పర్యవేక్షంచారు.బి. కమలాకర్, ఇన్‌స్పెక్టర్, జడ్చర్ల పి.ఎస్--- సాక్షుల హాజరు మరియు కోర్టు వ్యవహారాలను సమన్వయం చేశారు.కోర్టు లైజన్ మరియు విధుల నిర్వహణలో సి. నర్సిములు, ఏఎస్సై, ఎం. నర్సిములు, హెూంగార్డ్, రాములు, హెడ్ కానిస్టేబుల్, యాదయ్య, పోలీస్ కానిస్టేబుల్. ఈ కేసులో నిదితుడికి శిక్ష పడడానికి కృషి చేసిన న్యాయశాఖ అధికారులు, పోలీస్ అధికారులందరినీ మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు మరియు బలహీన వర్గాలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, చట్టం అందరికీ సమానమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# "ఐఐఐటి లక్ష్యంగా చదవాలి" -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**హన్వాడ. జనవరి 9. (అఖండ భూమి న్యూస్ )** :మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు తన స్వంత నిధులతో నిష్ణాతులైన అధ్యాపకుల చేత తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ ఆధారిత స్టడీ మెటీరియల్స్‌ను హన్వాడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) మరియు మహాత్మా జోతిబా పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డిజిటల్ కంటెంట్ ఆధారిత స్టడీ మెటీరియల్స్‌ను క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఖాయమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ద్వారా విద్యార్థులు విషయాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు నిరంతర సాధన ద్వారా తమ ప్రతిభను మరింత పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ డిజిటల్ కంటెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఐఐఐటి కళాశాలల్లో సీటు పొందే అవకాశం ఉంటుందని, అందుకే ఐఐఐటి లక్ష్యంగా పెట్టుకుని పట్టుదలతో చదవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మీ శ్రమ కూడా ఆ లక్ష్యానికి తగ్గట్టుగా ఉండాలని సూచించారు విద్యార్థుల విద్యాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై పూర్తిగా దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరిగిందని, ఉచితంగా డిజిటల్ స్టడీ మెటీరియల్స్ అందించినందుకు ఎమ్మెల్యే కి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ , హన్వాడ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండలంలోని సర్పంచులు బొట్టు శ్రీను , లింగం నాయక్, శ్రీను నాయక్, నాయకులు దేవేందర్, శ్రీరాములు గౌడ్, రఘుపతి రెడ్డి, మేకల శివ ఎంఇఓ గోపాల్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# భావితరపు సైంటిస్టులను తయారుచేసిన ఘనత గురువులదే..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ శుక్రవారం మూడవ రోజుతో ముగిసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 7 విభాగాలలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. జూనియర్, సీనియర్, నేషనల్ , సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించారు. అంతేకాక విద్యార్థులకు సమాజానికి అవసరమైన ఆవిష్కరణ చేయాలని సూచించి ఉత్తేజ పరచడం జరిగింది. చివరగా ముగింపు సమావేశం గౌరవ శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన చిన్నమైల్ అంజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడినారు. అదేవిధంగా విద్యార్థులను విద్య అర్జించడం లోనే కాక సర్వతో ముఖాభివృద్ధి సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని సూచించినారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రామ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల పై వివరించారు. 33 జిల్లాల అధికారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ నికోలాస్ మాట్లాడుతూ. ప్రభుత్వం అనేకమైన పథకాలను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధి కొరకు , విద్యార్థుల సంక్షమానికి కొత్త కొత్త కార్యక్రమాలు ఎన్నో చేబడుతున్నామని అవి విద్యార్థుల విద్యాభివృద్ధికే కాక సహ పాఠ్యాంశాలలో అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాయని వివరించినారు. ముఖ్య అతిథి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులకు విద్యతోపాటు దేశభక్తి కూడా అవసరమని మారుతున్న సమాజపు అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ఆ విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపాటు. తదుపరి వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ల ప్రధానమంత్రి కార్యక్రమం ముగిసింది.






# నేషనల్ సెమినార్లు,సింపోసియం బ్రోచర్ లను ఆవిష్కరించిన

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో నిర్వహించనున్న నేషనల్ లెవెల్ మ్యాథమెటిక్స్,కామర్స్ సెమినార్ మరియు కంప్యూటర్ సైన్స్ సింపోజియంలకు సంబంధించిన బ్రోచర్లను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలోని తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ లో పాల్వంచ డిగ్రీ కళాశాలలో మొత్తం మూడు జాతీయ సెమినార్లకు అనుమతి రావడం అనేది గొప్ప విషయం అని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.మ్యాథమెటిక్స్ సెమినార్ ఫిబ్రవరి 4 మరియు 5, 2026 తేదీలలో,నేషనల్ లెవెల్ కామర్స్ సెమినార్ ను మార్చి 9 మరియు 10, 2026 తేదీలలో,అలాగే నేషనల్ లెవెల్ కంప్యూటర్ సైన్స్ సింపోజియంను ఫిబ్రవరి 12 మరియు 13, 2026 తేదీలలో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ...వివిధ విద్యాసంస్థల నుండి అకాడమిషియన్లు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఈ జాతీయ స్థాయి అకాడమిక్ కార్యక్రమాలలో పాల్గొని వీటిని ఘన విజయంగా నిలపాలని హృదయపూర్వక ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెమినార్ మ్యాథమెటిక్స్ కన్వీనర్ పొట్ల పువ్వు శ్రీనివాసరావు,కామర్స్ సెమినార్ కన్వీనర్ పారెల్లి శ్రీనివాస్,కంప్యూటర్ సింపోసియం కన్వీనర్ కోటగిరి రాంబాబు,డి రమేష్,డాక్టర్ వేముల కామేశ్వరరావు,దీపిక మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 10-01-2026

# రాజంపేటకు చేరుకున్న సిపిఐ కళాజాత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 9 (అఖండ భూమి న్యూస్);** భారత కమ్యూనిస్టు పార్టీ. ప్రచార జాత సందర్భంగా రాజంపేట మండలం చేరుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజంపేట బసవన్నపల్లి ఆరుగొండ కొండాపూర్ గ్రామాల్లో సిపిఐ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలను ప్రజలకు అమలు చేయకుండా రైతు చట్టాలను వెనక్కి తీసుకోకుండా పార్లమెంట్లో మరోసారి ఆమోదించడం, రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.పది సంవత్సరాలు అవుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కనీసము ప్రజలకు ఇచ్చిన హామీలు గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు వితంతు పింఛన్లు, షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మ లాంటి పథకాలు నిరుపేదలకు అమలు కావడం లేదని కేవలం పార్టీ కార్యకర్తలకి అమలు అవుతున్నాయని




వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ముందు హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు లేకుంటే ఈ నెల జనవరి 18వ తేదీన చలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సుమారుగా 10 లక్షల మంది సిపిఐ కార్యకర్తలు అభిమానులు కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకులు మల్లేష్, రాజంపేట మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్ ,హనుమాన్లు, నాగమణి ,స్వప్న ,రాజవ్వ, సాయిలు, రేణుక, చంద్రయ్య, రాజయ్య, రాములు, చంద్రశేఖర్, అరుణ్ ,రాజ గౌడ. లింగం ,రాజన్న ,మల్లన్న, సాయిరాం, సిద్ధిరములు రాజంపేట బసవ పల్లి, అరుగొండ ,కొండాపూర్ గ్రామ శాఖలో జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పోరాడుతుందని, చలో ఖమ్మం సిపిఐ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;, జనవరి 9 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షమం కోసం పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం కేటీఆర్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. కేటీఆర్ తన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ తిరుమల రెడ్డి, అబ్దుల్ మొయిన్, సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్, యువ నాయకులు సయ్యద్ గౌస్, అతిక్, రఫత్, భూపతి, ఎజాజ్, ఫేజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో సంక్రాంతి సందడి ముందే వచ్చింది



**చర్ల, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో సంక్రాతి సందర్భంగా సంక్రాంతి పండుగని, పాత సాంప్రదాయాలను పిల్లలకి వివరిస్తూ ప్రదర్శనగా చూపారు. సంక్రాంతి తెలుగువారి అతిపెద్ద పండుగ,ఇది పంట కోత తర్వాత వచ్చే సంబరం,చెడును వదిలి మంచిని ఆహ్వానించేందుకు జరుపుకుంటారు అని ఇది భోగి, మకర సంక్రాంతి, కనుమ అని మూడు రోజులు వైభవంగా జరుపుకుంటామని సంక్రాంతి అంటే భోగి మంటలు,ముగ్గులు, గొబ్బెమ్మలు,గంగిరెద్దుల ఆటలు, పతంగులు,పిండివంటలు, కోడిపందాలతో ఇళ్లు ఊర్లు కళకళ లాడుతాయి అని,సంక్రాంతి అభివృద్ధికి సూచన అని కొత్త పంటలు ధాన్యాలు, పిండివంటలతో అందరి ఇళ్ళు సమృద్ధిగా ఉంటాయి అని, సంక్రాంతికి రైతులకి పశు పక్షదులకు కృతజ్ఞతలు తెలపాలి అని సంస్థ డైరెక్టర్ లిఖిత విద్యార్థులకు వివరించారు.అంతేకాకుండా పండుగ వాతావరణాన్ని పాఠశాల ప్రాంగణంలో ఇంత బాగా రూపొందించిన ఉపాధ్యాయులను, ఆయాని ప్రశంసించారు.సంస్థకి వీరి సహకారం ఎంతో ఆనందం అని ఈ కార్యక్రమం టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో మిగిలిన వారి సహకారంతో సూపర్ గా జరిగింది. అని,విద్యార్థులు బాగా ఉత్సాహంతో భోగి మంటచుట్టు చేరి ఆడి పాడి,ముగ్గుల,గాలి పటాల పోటీల్లో పాల్గొన్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరి టీచర్ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి భోగి రోజు ఉదయాన్నే నలుగుపిండితో తైలబ్యంగాణ స్నానాలు చెయ్యాలని చెడుని వదిలి మంచి వైపు మన ఆలోచన ఉండాలని ఎలనైతే భోగి మంటల్లో పాత సామాను దహింపచేస్తామో అలా అని వివరించారు.చంద్రకళ టీచర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి



ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభం అని,పిల్లలకి భోగి పళ్ళు పోసి ఆశీర్వదిస్తారని రైతులు కూడా ధాన్యపు రాశులతో ఎంతో సంతోషంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. పాఠశాల ఆవరణలో ఆనందంగా పాలు పొంగించి పరవణ్ణం వండి పండుగని అందరి మధ్య వేడుకగా నిర్వహించారు.గొమ్ముగూడెం విద్యార్థి మనివరుణ్ హరిదాసు వేషంలో అందర్ని అలరించాడు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్...







**ఆలేరు జనవరి 9. (అఖండభూమి న్యూస్):** మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న సంగతిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పట్ల పోరాటాలు చేస్తూనే, విద్యార్థులను దాగివున్న సృజనాత్మక శక్తిని బయటకు తీసేందుకు అనేక పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్టల విద్యాసాగర్, నాయకులు ఎస్కే లతీఫ్, తిలక్, సిద్ధు, రేగోటి ప్రశాంత్, రాజకుమార్, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

# నోరు అదుపులో పెట్టుకోకుంటే మీ ఇంటిని ముట్టడిస్తాం



**సూర్యాపేట, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నోరు అదుపులో పెట్టుకోకుంటే దిష్టిబొమ్మ దహనం చేసినం అని తర్వాత మీ ఇంటిని ముట్టడిస్తాం అని సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర రైతు సంక్షమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిలి శివ చరణ్ రెడ్డి ల ఆదేశానుసారం కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. మీ బలుపు మాటలు తగ్గించుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. మీరు ఇదే విధంగా మాట్లాడితే మీకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాహుల్, రేవంత్ రెడ్డి కలిసి మీ నాన్నను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టిన మీకు ఇంకా సిగ్గు రాలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అనేక సంక్షమ పథకాలు అందించామని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామస్థాయి నుండి నేడు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణు, నాగుల వాసు కొండపల్లి దిలీప్ రెడ్డి, బొడ్డు సాయి, జావిద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు జహీర్, మామిడి గౌరయ్య, గండూరి రమేష్, సుధాకర్, అశోక్, కోల నాగరాజు, సమీర్,పంతంగి దశరథ, గడ్డం వెంకన్న, ఆలేటి మాణిక్యం, మల్లె పాక అనిలు, సిరివెళ్ల శబరి, అనంతుల నాగరాజు, డి ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల దంపతుల పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించాలి

ఎమ్మెల్సీ సత్యం పిలుపు....





**ఆత్మకూర్ ఎం జనవరి 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆలేరు ప్రథమ ఎమ్మెల్యే, మొట్టమొదటి ప్రతిపక్ష నాయకురాలు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి, భువనగిరి మొదటి ఎమ్మెల్యే ఆరుట్ల రామచంద్రారెడ్డి దంపతులు చేసిన పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఉన్నత పాఠశాలల బాలబాలికల క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం, దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం ఆరుట్ల దంపతులు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు....





**రాజపేట జనవరి 9. (అఖండభూమి న్యూస్):** స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేనోవో క్యాన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు ఇంజ మహేష్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ముందస్తు పరీక్షలు, అవగాహన చాలా అవసరమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు



**సూర్యాపేట, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి ఆర్ శ్రీదేవిని మరియు ఏ నళినిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య మాట్లాడుతూ, "తెలంగాణలో మెజారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో వాటా దక్కేవరకు మా పోరాటం ఆగదనీ. కేవలం కొన్ని కుటుంబాల చేతుల్లోనే ఉన్న అధికారాన్ని సామాన్యులకు అందించడమే టీఆర్పీ పార్టీ ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై అనేకమంది యువకులు, సామాజిక కార్యకర్తలు పార్టీలోకి వస్తున్నారని, ఇది ఒక శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, కార్యదర్శి మల్లేష్ యాదవ్, పెన్పహాడ్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 13 నుండి 15 వరకు పతంగుల పండుగ

ప్రభుత్వ విప్ బీర్ల...



**ఆలేరు జనవరి 9.(అఖండభూమి న్యూస్):** జనవరి 13 నుండి 17 వరకు హైదరాబాదులో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ (పతంగుల పండుగ) ను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో చరవాణిలో మాట్లాడుతూ జనవరి 16, 17 తేదీలలో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో మెగా డ్రస్ షో నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 16 నుండి 18 వరకు హార్ట్ ఎయిర్ బెలూన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం హైడ్రా ఆధ్వర్యంలో పునర్జీవింపజేసిన చెరువుల వద్ద కూడా పతంగుల పండుగను నిర్వహిస్తామని అన్నారు. ఈ పండుగ కార్యక్రమానికి 90 మంది జాతీయ, అంతర్జాతీయ కైట్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...

# ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే కుటుంబ పండుగ సంక్రాంతి





**చౌటుప్పల్ జనవరి 9. (అఖండభూమి న్యూస్):** ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే పండుగ సంక్రాంతి అని గ్రీన్ బ్రో విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ బ్రో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినిలు రంగుల వలువలతో ముగ్గులను తీర్చిదిద్దారు. బొమ్మలుకలు రకరకాల పిండి వంటల ప్రదర్శనలను నిర్వహించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. హరిదాసు, గంగిరెద్దుల వేషధారణలో విద్యార్థులు పలువురిని ఆకట్టుకున్నారు. ఎరుకల స్వామి వేషధాలు విచ్చేసి అందరికీ ఎరుక చెప్తానని చిన్నారి హడావుడి చేసింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ భోగిమంటలు వెలిగించారు. పాలకడవలో పాలను పొంగించారు. విద్యార్థులంతా కలిసి కోలాటం మారుతూ సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల గాలిపటాలతో అంబరాన్ని నింపేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మ, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ లక్ష్మనరసింహస్వామి వారి ఆలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి విష్వనాథన్ పూజలు











**యాదగిరిగుట్ట జనవరి 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతి గా పేరు పొందిన యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మ నరసింహ స్వామి వారిని శుక్రవారం నాడు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంచీపురం మాజీ ఎంపీ విష్వనాథన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఆయనకు ఆలయ అధికారులతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షంచారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల అయిలయ్య స్వగృహంలో విష్వనాథన్ ను కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు....

# ముద్ర హై స్కూలు లో ముందస్తు అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు







**పుల్లల చెరువు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగు లోగిల్లో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పంటలు పండి ధాన్యం ఇంటికి చేరి రైతు కుటుంబాలు అనందం తో ఈ పండుగ జరుపుకుంటాయని ముద్ర హై స్కూల్ సెక్రటరీ నాగార్జున రెడ్డి గారు అన్నారు.శుక్రవారం స్థానిక ముద్ర హైస్కూలు నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మరియు సాయి కుమార్ రెడ్డి గారు హాజరై సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.. సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె వాతావరణం తో ముడిపడి తెలుగువారు సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. పండుగలు తెలుగు సాంప్రదాయానికి,సంస్కృతి కి ప్రతీకగా నిలుస్తాయని,ముక్యంగా సంక్రాంతి పండుగ తెలుగు వారి లోగిలల్లో కొత్త శోభను,కాంతులను తీసుకొని వస్తుందని అన్నారు.మహిళలు,రంగవల్లులతో ఇంటి ముందు అందంగా అలంకరించడం, బోగి పండగ రోజు పిల్లలకు భోగి పళ్ళను పోయడం,హరిదాసుల ఇళ్ల దగ్గర కీర్తనలు,వంటి ఆచారాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సాంప్రదాయాలను గౌరవించడం,కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం,బంధాలను బలోపేతం చేసుకోవడం,చెడును విడిచిపెట్టి మంచిని స్వాగతించడం నేర్పుతుందని అన్నారు.మానసిక ఉల్లాసాన్ని ,శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చే పండుగ సంక్రాంతి అన్నారు. ముందుగా ముద్ర హై స్కూల్ లో వేసిన ముగ్గులు ను సుబ్బారెడ్డి పరిశీలించారు.. హరిదాసుల వేషధారణలో ఉన్న విద్యార్థులను అభినందించి విద్యార్థులతో కలిసి పతంగులు ఎగురవేసి విద్యార్థులను ఉత్సాహ పరిచారు.లి విద్యార్థులు భోగిమంటలు వేసి భోగి మంటలు చుట్టూ తిరుగుతూ కోలన్న పాటలు, బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు.లికార్యక్రమంలో ముద్ర హైస్కూలు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కు వినతి పత్రం అందజేసిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!



**హైదరాబాద్ జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలను ఏర్పాటు చేయాలనీ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిసి,వినతి పత్రం అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ,మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఒక ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి పిలుపు...



**ఆలేరు జనవరి 9. (అఖండభూమి న్యూస్):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సీనియర్ నాయకులు ఎంఎస్ విజయకుమార్, చింత కింది మురళి, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలి.....ఈవో కామేశ్వరి, పలుచాని మహేశ్వర్ రెడ్డి



**నందికొట్కూరు, జనవరి 9 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు సమూహ దేవస్థానములు--2 పరిధిలోని శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి దేవాలయంలో జనవరి 8 నుంచి 17 వరకు నిర్వహించనున్న సంక్రాంతి తిరుణాల బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో జయప్రదం చేయాలని దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కామేశ్వరి, పగిద్యాల టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కామేశ్వరి, పలుచాని మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఈవో కామేశ్వరి మాట్లాడుతూ జనవరి 14న ఏకాదశి సందర్భంగా శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, 15న స్వామివారి రథోత్సవం, 16న పారువేట ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రథోత్సవానికి అమరావతి హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్ రెడ్డి సహా ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. పలుచాని మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, పురోహితులు సమిష్టిగా సహకరించి సంక్రాంతి తిరుణాలను విజయవంతం చేయాలని కోరారు. రథోత్సవం అనంతరం రేలా--రేలారే రేలా, ఆర్కెస్ట్రా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థినీ ,విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి: ప్రిన్సిపల్ కె విజయలక్ష్మ



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థినిలు చదువుతోపాటు దేశ ప్రతిష్టల గురించి కూడా అవగాహన కలిగి ఉండటం వారి యొక్క ఉత్తమ ఫలితాలకు దోహదపడుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ కె విజయలక్ష్మ అన్నారు. కావూరు గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని కూచిపూడి వెంకట రమ్య వీర్ గాథ 5.0 కేటగిరీ - 2 విభాగంలో విజేతగా ఎంపిక అవడం పట్ల విద్యార్థినిని శుక్రవారం అభినందించారు. భారతదేశానికి చెందిన వీరత్వ పురస్కార గ్రహీతల ధైర్య సాహసాలు ,త్యాగాల గాధలు ద్వారా విద్యార్థిని ,విద్యార్థులు లో దేశభక్తిని పెంపొందించడం అన్నారు. గాలంట్రీ అవార్డు గ్రహీత సుబేదార్ మేజర్ బాణాసింగ్ -"సియాచిన్ సింహం"అనే కథనంపై రచించిన కవిత ద్వారా వెంకట రమ్య విజేతగా నిలిచిందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని రమ్యను పాఠశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## అనుమతులు లేకుండా ఇంజిన్ బోట్లు నడిపితే కఠిన చర్యలు.. ముచ్చుమర్రి..ఎస్సై.. నరేంద్ర



**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పగిద్యాల మండల పరిధిలోని నెహ్రూ నగర్ వద్ద అర్లపాడు ఘాట్ నుంచి మరో ఘాట్‌కు అనుమతులు లేకుండా ఇంజిన్ బోటును నడుపుతున్న నలుగురు వ్యక్తులను ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వారిని మండల తహసిల్దార్ శివ రాముడు ఎదుట హాజరు పరచినట్లు సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ పరిధిలో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా ఇంజిన్ బోటులు లేదా పడవలు నడపడం పూర్తిగా నిషేధమని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే కొల్లా పూర్‌లో జరగబోయే సింగపట్నం జాతర సందర్భంగా కూడా అవసరమైన అనుమతులు లేకుండా పడవ ప్రయాణాలు చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్న పోలీసులు, ప్రజల భద్రత దృష్ట్యా అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## టీటీడీ కల్యాణ మండపం పరిశీలనకు మాజీ మంత్రి బుగ్గన వస్తున్నారనే సమాచారంతో గేటుకు తాళాలు వేసిన అధికారులు





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 09 (అఖండభూమి న్యూస్):** డోన్ పట్టణంలోని నూతన టీటీడీ కల్యాణ మండపం ను పరిశీలించేందుకు వచ్చిన మాజీ మంత్రి బుగ్గన, మంత్రి వస్తున్నారనే సమాచారం తోనే గేటుకు తాళాలు వేసారంటున్నా వైస్సార్సీపీ నాయకులు. గతంలో కూడా డోన్ =&దీ ప్రభుత్వ అతిధి గృహంలో ఉదయం వాకింగ్ చేయడానికి వచ్చినప్పుడు ఇదే ఘటన..దీంతో ఆగ్రహం వ్యక్తం చెసిన బుగ్గన, గత మా ప్రభుత్వం లో డోన్ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు శాంక్షన్ చేస్తే, ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం పనులను పూర్తి చేయకపోగా, ఇలాంటి తాళాలు వేసే సంస్కృతి ని మొదలుపెట్టింది,తమ ప్రభుత్వం హయాంలో శాంక్షన్ అయినా టీడీపీ కల్యాణ మండపం పేదల అవసరం కోసం నిర్మాంచమని, ఇక్కడున్న పరిస్థితులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకం పాలనను ఎండాకట్టేలా,ప్రజలకు అర్థమయ్యేలా పోరాడ్తామని చెప్పారు....అలాగే కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తల తో మాట్లాతు రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎలక్షన్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించబోతుందని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల్లో ఎంతో వ్యతిరేకత మొదలైందని ఎప్పుడు ఎలక్షన్లు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు గారు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి గారు, జెడ్పిటిసి రాజకుమార్ గారు, డోన్ మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు గారు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమీ హై స్కూల్ నందు ఘనంగా సంక్రాతి సంబరాలు





**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణం వినుకొండ రోడ్డు లో వున్నా శ్రీ గౌతమి హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి పి. ఆంజనేయులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి, మకర సంక్రాతి మరియు కనుమ పండగల గురించి పాఠశాల లోని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ. భోగి మంటలు వెలిగించి పిల్లలతో ప్రత్యేకంగా నిలిచారు, అదేవిదంగా ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు పలు వేష దారులతో అందరిని ఆకట్టుకున్నారు విద్యార్థులు సంక్రాతి ముగ్గులు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమీ జూనియర్ కాలేజీ ప్రిన్స్ పాల్ జి. త్రిపురారెడ్డి విద్యార్థిని విద్యార్థులకు మాట్లాడుతూ పండుగలు తెలుగు సాంప్రదాయాలను, సంస్కృతి, ప్రజల ఐక్యతను సాంప్రదాయాలను గౌరవించడం, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం, బంధాలను బలోపేతం చేసుకోవడం, చెడును విడిచిపెట్టి మంచిని స్వాగతించడం నేర్పుతుందని అన్నారు. మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చే పండుగ సంక్రాంతి అన్నారు.. కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్స్ పాల్ యస్ .రవి బాబు స్కూల్ ఏ .ఓ. గాలి రెడ్డి గతో పాటుగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సహంగా సంబరాలు జరుపుకున్నారు.

## బ్రిలియంట్ హైస్కూలు లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

### పండుగలు తెలుగు సాంప్రదాయాలను,సంస్కృతి,ప్రజల ఐక్యతను తెలియజేస్తాయిలి

### మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు



**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగు లోగిల్లో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పంటలు పండి ధాన్యం ఇంటికి చేరి రైతు కుటుంబాలు అనందం తో ఈ పండుగ జరుపుకుంటాయని ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి.ఆంజినేయులు అన్నారు. శుక్రవారం స్థానిక బ్రిలియంట్ హైస్కూలు నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా ఆంజినేయులు హాజరై సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు..ఆంజినేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె వాతావరణం తో ముడిపడి తెలుగువారు సంతోషంగా జరుపుకుంటారని అన్నారు.పండుగలు తెలుగు సాంప్రదాయానికి,సంస్కృతి కి ప్రతీకగా నిలుస్తాయని,ముక్యంగా సంక్రాంతి పండుగ తెలుగు వారి లోగిలల్లో కొత్త శోభను,కాంతులను తీసుకొని వస్తుందని అన్నారు.మహిళలు,రంగవల్లులతో ఇంటి ముందు అందంగా అలంకరించడం,పిల్లలకు భోగి పళ్ళను పోయడం,హరిదాసుల కీర్తనలు,వంటి ఆచారాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు. బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ కుల్లాయప్ప (కె. పి) మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సాంప్రదాయాలను గౌరవించడం,కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం,బంధాలను బలోపేతం చేసుకోవడం,చెడును విడిచిపెట్టి మంచిని స్వాగతించడం నేర్పుతుందని అన్నారు.మానసిక ఉల్లాసాన్ని ,శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చే పండుగ సంక్రాంతి అన్నారు. ముందుగా మండల విద్యాశాఖాధికారి ఆంజినేయులు విద్యార్థినీలు వేసిన ముగ్గులు పరిశీలించారు.. హరిదాసుల వేషధారణలో ఉన్న విద్యార్థులను అభినందించి విద్యార్థులతో కలిసి పతంగులు ఎగురవేసి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. విద్యార్థులు



భోగిమంటలు వేసి భోగి మంటలు చుట్టూ తిరుగుతూ కోలన్న పాటలు, బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు. కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డర్ వినోద్ ను శాలువ,పూలమాలలతో సత్కరించి అభినందించిన డోన్ డీఎస్పీ



**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ మండలం సీసంగుంతల గ్రామానికి చెందిన కొట్టే వినోద్ తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలలో సత్తా చాటి స్వర్ణ పథకాన్ని సాధించాడు... ఈ సందర్భంగా డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సి. ఐ. ఇంతియాజ్ భాష, టౌన్, రూరల్ ఎస్. ఐ లు, పోలీసులు ఆధ్వర్యంలో సన్మానించారు. డోన్ డీఎస్పీ మాట్లాడుతూ తమిళనాడు లో నిర్వహించిన జాతీయస్థాయి బాడీ బిల్డర్ పోటీలలో 80 కిలోల బరువు విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణమని అన్నారు.భవిష్యత్ లో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. యువత చెడు వ్యాసనాల భారిన పడి జీవితం నాశనం చేసుకోకుండా, ఇలా దేహాదారుడ్యాంగ ఉండలన్నారు..

## మహాత్మా ఫాతిమా జయంతి వేడుకలు



**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణం ఉర్దూ ఉన్నత పాఠశాలలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పాఠశాల మహిళ ఉపాధ్యాయిని లకు ఘనంగా శాలువాతో సత్కరించి చిన్నారులకు చాక్లెట్లు పంచడం జరిగింది. అనంతరం ఇస్మాయిల్. మాట్లాడుతూ ఆధునిక భారతదేశ మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు మహాత్మ ఫాతిమా షేక్ అని అన్నారు అనగారిన వర్గాల ప్రజల జీవితాలకు అక్షర దీపం అందించడానికి ముఖ్యంగా మహిళలు చదువుకోటానికి పెద్దపీట వేసిన మహిళ ఫాతిమా షేక్ గాని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాను కూడా చదువుకొని సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలి అని తమ నివాసాన్ని మొదటి పాఠశాలగా ఏర్పాటు చేయటానికి త్యాగం చేసిన మహిళ అని అన్నారు. ఫాతిమా గారి ఆదర్శాలను స్పూర్తిగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. అలాగే ఫాతిమా షేక్ గారి జయంతిని అధికారకంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎవీ ప్రసాద్ . విద్యా కమిటీ చైర్మన్ హుస్సేన్ ావీ= ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ జబివుల్లా . ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేర్ చోటు షేక్ సత్తార్ షేక్ బాషా షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రజ్ఞ లో ఘనంగా, సంక్రాంతి సంబరాలు,ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు





**జగ్గంపేట, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో చైర్మన్ బండారు నాగబాబు గారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు,జేవిఆర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు గారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి,సాంప్రదాయ పండుగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని,విద్యార్థులు సంక్రాంతి పండుగ ను కుటుంబ సభ్యులతో ఆనందం గా జరుపుకోవాలని ,ముగ్గుల పోటీలు నిర్వహించడం ద్వారా మహిళల్లో ఐక్యతను, సృజనాత్మకను చాటవచ్చని తెలిపారు.హరిదాసుల వేషధారణ, బోగి మంటలు,చిన్నారులకు భోగి పళ్ళ పోసి ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఈర్లీ చిన్ని,నీలం దేవి,కొండేపూడి సుమంజలి నిలిచారు.విద్యార్థుల ముగ్గుల పోటీల్లో కొల్లు జాహ్నవి,కాకినాడ అఖిల,సుమతి బహుమతులు గెలుచుకున్నారు చిన్నారుల సాంస్కృతిక నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మ, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్,పులిగ పవన్, అడపా ఆనంద్ , బాలిన అరుణ దేవి, శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాతవరం ఎంపీపీ స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ఎంపీ యూపీ స్కూల్లో శుక్రవారం సాంప్రదాయాలను సంస్కృతి ప్రజల ఐక్యతను తెలియజేస్తూ సంక్రాంతి సంబరాలు విద్యా కమిటీ చైర్మన్ పోలవరపు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పంటలు పండి ధాన్యం ఇంటికి చేరి రైతు కుటుంబాలు ఆనందంతో ఈ పండగ జరుపు కుంటారని ఆయన అన్నారు అనంతరం ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తో కలసి సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మహిళలు రంగవల్లులతో ఇంటి ముందు అందంగా అలంకరించడం జరుగుతుందని పిల్లలకు భోగిపళ్ళు పోయడం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలో అలరింపజేశారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుమల్లె - లక్ష్మవాడ జెడ్పిహై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం పెనుమల్లె - లక్ష్మవాడ జెడ్పిహై స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన పండగల్లో అతిపెద్దపండగ గా చెప్పుకునే సంక్రాంతి హడావిడి సర్కార్ స్కూల్లల్లో నాలుగురోజులు ముందుగానే వచ్చేసింది.కొత్తసంవత్సరం తొలిరోజుల్లో పాడిపంటలు పుష్కలంగా ఇంటిల్లపాధి ఆనందాలతో భోగిమంటలతో,పిండివంటలతో,ఆడపిల్లలు అలంకరణలతో,అల్లుళ్ల హడావుడితో హాయిగా చేసుకునే సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతిశోభను సర్కార్ బడులల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం శు క్రవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కాట్రేనికోన మండలం పెనుమల్లె-లక్ష్మవాడ గుత్తుల రామమూర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిపి విద్యార్థులు,గ్రామ పెద్దలసమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.సంక్రాంతి పండుగలో ప్రతిఅంశాన్ని విద్యార్థులు క్రోడీకరించి ఆకర్షణీయమైన వేషధారణతో గ్రామపెద్దలను, విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు.ముఖ్యంగా సంక్రాంతి పండుగలో ఇళ్ళముందు తారసపడే చక్కనైన రంగవల్లికలు,గొబ్బెమ్మలు, డుడూ బసవన్న హెయలు, పాడిపంటలు విశిష్టత,పిండివంటల రుచులు,దేవుళ్ళను కొలిచే ప్రభలు, తీన్మార్ డ్యాన్సులు విద్యార్థులు కళ్లకు కట్టినట్టు చూపించారు. గ్రామపెద్దలు రాజకీయం కాసేపు పక్కనపెట్టి విద్యార్థులుతో కలిసి హాయిగా సంక్రాంతి పండగలో పాల్గొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పెనుమల్లె సర్పంచ్ వంకా ఏడుకొండలు,లక్ష్మవాడ సర్పంచ్ చోల్లంగి శ్రీలక్ష్మ వెంకటేశ్వరరావు,బంటుమిల్లి గదుత్తుల సత్యనారాయణ,ఉప్పాడి సోసైటీ చైర్మన్,వంగా మల్లికార్జునరావు,పాఠశాల ఎస్ యం సి చైర్మన్ వంగా సత్తిరాజు, ఎంపిటిసి బీర ధనంజి,పాఠశాల హెచ్ యం శిరిజినీడి రాజేశ్వరిదేవి, కొల్లు ఆనందకుమార్,పాఠశాల అభివృద్ధి కమిటీ గుత్తుల రవీంద్ర,సీనియర్ నాయకులు కొండేటి చినబాబు,బల్ల సుబ్రహ్మణ్యం గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వామ్మో ఇన్ని సమస్యలు ఉన్నాయా.. మీ సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి...



**నందికొట్కూరు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ఈ రెండేళ్ల కాలంలో తాను ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ వినతి పత్రాలకు సంబంధిత శాఖ అధికారుల ద్వారా పరిష్కరిస్తున్నానని, అయితే ప్రతి సారీ వందల మంది తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలు వినతి పత్రం ద్వారా అందిస్తున్నారని, మీ అందరి సమస్యలు కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటున్నానని, ఏ సమస్యకైన సమస్య పుట్టినప్పుడే పరిష్కారం కూడా ఉంటుందని, ఆ పరిష్కారం కోసం వెతికి, వెతికి మీకు న్యాయం చేసే బాధ్యత తనదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది అర్జీ దారుల నుంచి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వయానా వినతి పత్రాలు తీసుకున్నారు. కొన్ని వినతి పత్రాలకు వెంటనే సంబందించిన శాఖ అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ చేసి పరిష్కారం చూపారు. మరికొన్ని వినతి పత్రాలు ఆయా శాఖల అధికారులకు పరిష్కారం చూపాలని పంపారు. అన్ని శాఖ అధికారులు కూడా సహకరిస్తున్నారని మీ సమస్యలు దశల వారిగా పరిష్కారం చూపుతానని, మీ అర్జీలకు పరిష్కారం లభించకుంటే మళ్ళీ నన్ను కలువండి ఎందుకు ఆ అధికారి పరిష్కరించలేదో నేనే అడుగుతా అంటూ అర్జీ దారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగల్ కరీముల్లా ని కలిసి పరామర్శించిన ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే



**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రోజు తాడేపల్లి లోని మనిపాల్ హస్పిటల్ లో ఇటీవల అనారోగ్య కారనంగా చికిత్స పొందుతున్నా వైసీపీ నాయకులు మెగల్ కరీముల్లా ని కలిసి పరామర్శించిన ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,వైసీపీ నాయకులు.

## రెయిన్బో పాఠశాలలో వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### మన తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మనం జరుపుకునే పండుగలు ఉంటాయి

### దొంతా కిరణ్ గౌడ్ - ఛైర్మన్.





**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగు ప్రజల కుటుంబాలు పాడి పంటలు చేరువయ్యే ఈ శుభదినం మకర సంక్రాంతి లోగిళ్లలో సరదా సంతోషాలతో ఉండాలని అందరికి ముందుగా ఈ పండుగ పర్వదినం శుభాకాంక్షలు. దొంతా కిషోర్ గౌడ్ - సెక్రటరీ ఒకరస్పాండెంట్. సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక రెయిన్బో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థుల సమ్మేళనంలో ఘనంగా జరిగాయి. టీచర్లకు, విద్యార్థి నిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు అలరించి భోగిమంటలు వేడి వారి ఉత్సాహాన్ని ప్రదర్శించడం జరిగింది.

అఖండ భూమి

శనివారం 10-01-2026

# సగర పేటలో మండల ప్రజా పరిషత్ మోడల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కంప్యూటర్ రూము, సర్వేపల్లి రాధాకృష్ణ భవనంలో అదనపు తరగతి గదులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**







**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ లోని సగర పేట మండల ప్రజాపరిషత్ మోడల్ పాఠశాలలో అంగరంగ వైభవంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, హరిదాసులు, పిండి వంటలు అన్ని రకాల కార్యక్రమామాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కంప్యూటర్ రూమ్, సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం బ్లాకులను ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధి కృషి చేసిన పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ మాస్టారు) ఇతర ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పి వీ మాస్టర్ కృషితో ఈ స్కూలు ఎంతో అభివృద్ధి చెందిందని గ్రామస్తులు సహకారంతో కంప్యూటర్స్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం, పాఠశాలకు కావలసిన అదనపు అంగులను నిర్వహించుకోవడం జరిగిందని ఇదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు గ్రామస్తులు 50% సహకారం అందిస్తే మిగిలిన 50% జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, మురళి రాజు,పి. బాలనాగు, సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, రాయుడు గోవిందు, పడాల రాంబాబు, పడాల బాలాజీ, చిత్రపు బాబు, శేఖర్ రాజు, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, సిడిపిఓ పూర్ణిమ, చింతాకుల ఈశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ నాగదేవి, నక్క వెంకటేష్, ములికి శివకుమార్, గండికోట రామస్వామి, తంగెళ్ల నాగరాజు, ఎడల చిరంజీవి, నక్క పెద్ద వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నాగం వెంకటపతి పుట్టినరోజు వేడుకలు





**ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**15 కార్లతో ర్యాలీగా వచ్చి వెంకటపతికి శుభాకాంక్షలు అందించిన గోకవరం టిడిపి నాయకులు...**

**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తంటికొండ హై స్కూల్ చైర్మన్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగం వెంకటపతి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిగినవి. గోకవరం నలు మూలల నుండి 15 కార్లతో ర్యాలీగా వచ్చి వెంకటపతికి టిడిపి నాయకులు శుభాకాంక్షలు అందించారు. అదే ర్యాలీతో జగ్గంపేట టిడిపి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. జగంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ వెంకటపతికి శాలువా కప్పి కేకులు కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా నాకు వెంకటపతి మాట్లాడుతూ నాకు ఆరాధ్యులు గురు సామానులు జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అదేవిధంగా నన్ను అభిమానించి 15 కార్లతో ర్యాలీగా వచ్చే శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని వెంకటపతి అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మండల కన్వీనర్ పిల్లా అర్జున్ సారధి (చంటిబాబు), తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర,దాసరి సీతారామకృష్ణ, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, తంటికొండ పెద్ద చెరువు చైర్మన్ బద్దిరెడ్డి రవి, ఎస్ బాబు, మాజీ ఎంపిటిసి గడ్డం బాబు, సిద్ధ పవన్, మండిగ గంగాధర్, తంటికొండ దేవస్థానం డైరెక్టర్ చింతల నాగు, తంటికొండ దేవస్థానం డైరెక్టర్ చప్పిడి పెంటరాజు, మాదేపల్లి వంశీ,పల్లా నరేష్, వరుసాల హరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులే రాష్ట్రానికి వెలలేని ఆస్తిఅని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. ప్రత్తిపాటి

**చైతన్య ఎలైట్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్, రోబోటిక్స్ టెక్నాలజీ అవగాహనా సదస్సులో ఉత్తమ ప్రాజెక్టులు తయారుచేసిన విద్యార్థుల్ని అభినందించిన ప్రత్తిపాటి.**







**చిలకలూరిపేట జనవరి 09( అఖండ భూమి న్యూస్):** శుక్రవారం స్థానిక చైతన్య ఎలైట్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్, రోబోటిక్స్, ఏఐ సాంకేతిక పరిజ్ఞాన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ లో ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన రోబోటిక్ పరికరాలు పరిశీలించి , సొంతంగా తయారుచేసిన సోలార్ విద్యుత్ తయారీ ప్రాజెక్టును అభినందించారు. అనంతరం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**ప్రపంచ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి...**

విద్యార్థినీ, విద్యార్థులే రాష్ట్రానికి వెలలేని ఆస్తిఅని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారని, వారి అభ్యున్నతి కోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల్ని నైపుణ్య కేంద్రాలుగా మారుస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పదో తరగతి పూర్తయ్యేనాటికి ప్రతి విద్యార్థి, పాఠ్యాంశాలతో పాటు, ప్రపంచ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలనే లక్ష్యసాధనకు పాఠశాల దశలోనే తొలి అడుగు పడాలన్నారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలని ప్రత్తిపాటి సూచించారు. చదువుల్లో రాణించే పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, చైతన్య ఎలైట్ స్కూల్ డైరెక్టర్ ఈదర గిరి, దాసరి రామకృష్ణ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంస్కృతి- సంప్రదాయాలతో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరభద్రాపురంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవోపేతంగా జరిగాయి.సంస్కృతి సంప్రదాయాలతోజరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు యంఇఓ ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి సంబరాలు చేయటం,మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియచేయటం శుభపరిణామం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా కనుమరుగవుతున్న హరిదాసు వేషాలు,గంగిరెద్దు ప్రదర్శనలు,రంగురంగుల రంగవల్లులు,ఉట్టి కొట్టడం భోగి మంటలు,గాలిపటాలు లాంటి ప్రదర్శనలు వివిధ పాఠశాలలో అందరిని ఆకట్టుకునే విధంగా ఉన్నాయని తెలిపారు.ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల ప్రతిభ చక్కగా వుందన్నారు. పండుగ వాతావరణం కళ్లకు కట్టినట్లు వేషధారణలు, బెలూన్ ఆటలు,నృత్యాలు నాటకాలతో చక్కగా అలరించారనీ విద్యార్థులను తర్ఫీదు నిచ్చిన, నాగేశ్వర నాయక్,బాద్రయ్య ఉపాధ్యాయులను అభినందించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల వై పాలెం హెడమాస్టర్ ఖాసీం మాట్లాడుతూ పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించటం సర్వమత సమ్మేళనానికి నిదర్శనమని, విద్యార్థులు పాల్గొన్నప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన వస్తుందన్నారు.జెడ్ పి హెచ్ ఎస్ వీరభద్రాపురం హెచ్ యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయుటకు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేస్తాయనీ,మానవ సంబంధాల కనుమరుగవుతున్న నేటికాలంలో ఈ పండుగలు బాంధవ్యాలను బలోపేతం చేయటానికి ఉపయోగ పడుతాయనీ తెలియచేశారు.విద్యార్థులకు బాగా తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్ , రాంబాబు ,కృష్ణ మూర్తి, లక్ష్మదేవి,సుభాషిణి మరియు ఉపాధ్యాయులు చక్కని సహకారం,ప్రోత్సాహం అందించారనీ అభినందించారు.అన్ని పాఠశాలల్లో పండుగ రైతుల వేషధారణ,కోలాట ప్రదర్శన , ఉట్టి కొట్టడం భోగి మంటలు ప్రదర్శన నాటికలు , ముగ్గులతో చక్కగా ఆకట్టుకున్నాయి.మండలంలో అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలవారు చక్కని వేషధారణలు,సంక్రాంతి ముగ్గులు,హరిదాసు ప్రదర్శనలు,గాలి పటాలు ఎగురవేయడం,విద్యా సాంస్కృతిక ప్రదర్శనలు , ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులను బహుమతులతో అభినందించారు.కార్యక్రమంలో యంఇఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు ఖాసీం వెంకటేశ్వర్లు , కొల్లయప్ప, త్రిపురారెడ్డి, రవి , వివిధ పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.మండలంలోని అన్నిపాఠశాలలవారు ముందస్తు పండగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించి,విద్యార్థులకు శుభాకాంక్షలతో నూతన అనుభూతిని కల్పించారనీ యంఇఓలు ఉపాధ్యాయులందరినీ శుభాకాంక్షలతో అభినందించారు.



# తుఫాన్ ప్రభావంతో పంటల పట్ల ముందు జాగ్రత్తలు తీసుకోండి

**గంగవరంలో రైతులకు వరి పంటలపై సూచన చేసిన ఎస్ ఐ శ్రీనివాస్.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ఇంతవరకు పంట చేతికి అంది వచ్చే వరి పంటలపై అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంప ఎస్ ఐ సిదరి శ్రీనివాస్ అన్నారు. కొయ్యూరు మండలం మంప పంచాయితీ నగరం గ్రామాన్ని శుక్రవారం ఎస్ ఐ శ్రీనివాస్ సందర్శించి కొచ్చిన వరి ధాన్యాన్ని గిరి రైతుల చేతికి అంది వచ్చిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి సంరక్షణ కల్పిస్తున్న రైతులతో ఎస్ ఐ అడిగితెలుసుకున్నారు. రైతుల ఆర్థిక సామాజిక స్థితిలపై, తెలుసుకున్నట్టు ఎస్ ఐ తెలిపారు. అనంతరం ఇదే పంచాయితీ గంగవరం ప్రజలతో ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామంలో జీవిన విధానం, ఆర్థిక స్థితిగతులను అడిగితెలుసుకున్నారు .యువత కు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మహిళాల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పందాలు, పేకాటలకు దూరంగా ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగానికి , అక్రమ రవాణా జోలికి పోరాధని సూచించారు. మారక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగాభారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలుఫాతిమా షేక్ జయంతి వేడుకలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** భారత దేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు జగ్గంపేట మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్స్ మాజీ చైర్మన్ ఎస్ఏ గఫూర్ హాజరై ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి మహిళలు విద్యార్థికి కృషి చేశారని ఆమెను ఆదర్శంగా తీసుకుని పలువురు మహిళలు ఉన్నత చదువులు చదువుకుని టీచర్లుగా ఉద్యోగాలు పొందారని ఆమె సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంటు షేక్ ఆరిఫ్, షేక్ సలీమ్, ఖాజా. ఇబ్రహీం. మహబూబ్ జానీ. దాదా. బాబు, మస్జిద్ గురువు, పాల్గొన్నరు.

# ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రభంజనం





**బాపట్ల జిల్లా జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కలెక్టర్ వినోద్ కుమార్ అఖండ భూమి దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రిక అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పత్రిక ద్వారా తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో భూమి దినపత్రిక ప్రభంజనం సృష్టిస్తుందని ప్రజల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెస్తూ పాఠకుల ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షంచారు ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ పరిశా వెంకట్ బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ కర్లపాలెం మండలం రిపోర్టర్ వినయ్ కుమార్ చెరుకుపల్లి రిపోర్టర్ రాంబాబుతదితరులు ఉన్నారు

# నేడు చెరుకుపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**( రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నేడు చెరుకుపల్లిలో విద్యుత్ సరఫరాలో మరమ్మత్తులు కారణంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు చెరుకుపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు ఈ వి రామానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్రహారత్పురా క సహాకారం అందించాలని ఏఈ తెలిపారు.

# ప్రత్తిపాటి ఆదేశాలతో టిట్కో గృహ సముదాయాలలో మన ఇల్లు మన సంక్రాంతి సంబరాలు... మున్సిపల్ షేక్ రఫాని



**చిలకలూరిపేట జనవరి 09 ( అఖండ భూమి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు సూచనలతో ఎన్టీఆర్ నగర్ టిట్కో గృహ సముదాయాలలో 10,11,12, మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు, శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులతో కలసి సంక్రాంతి సంబరాల నిర్వహణపై చర్చించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ 10,11,12, మూడు రోజుల పాటు పురపాలక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలల్లో తొలి రోజు ఆటల పోటీలు,మరుసటి రోజు ముగ్గుల పోటీలు నిర్వహించటం జరుగుతుందని, 12 వ తేదీన పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదగా బహుమతులు అందించటం జరుగుతుందని తెలిపారు,మూడు రోజులు పాటు జరిగే సంక్రాంతి సంబరాలలో పట్టణంలోని ప్రజలు అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు ఈ సమావేశంలో మహిళా కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో సంక్రాంతి సంబరాలు








**ఏలేశ్వరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు పట్టణ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి తదితరులు హాజరయ్యారు.సాంప్రదాయ సంక్రాంతిలో భాగంగా విద్యార్థులు భోగి మంటలు వేసి సంబరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సోదమ్మ,కొమ్మదాసు, హరిదాసు,గోదాదేవి వంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి.అలాగే చిన్నారులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలు,బొమ్మల కొలువు అందర్నీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద,కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకట రమణ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,నాయకులు మామిడి లలిత,కరోతు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నికేతన్ స్కూల్ లో రంగురంగుల ముగ్గులు.. హరిదాసుల కీర్తనలతో మొదలైన సంక్రాంతి సందడి





**జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండగ అంటే పల్లెల్లో ఎంతో హడావుడి ఉంటుంది. జనవరి నెల మొదలు కావడమే ఆలస్యం అన్ని గ్రామాల్లో ఈ వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రతిరోజు ఇంటి ముందు ముగ్గులు వేయడం, హరిదాసులు ఇంటింటికి తిరగడం వంటివి చూస్తుంటాం.. ఇక పిల్లలకు సెలవులిస్తే అందరూ ఒక్కచోట చేరి ఆడిపాడి సందడి చేస్తుంటారు. ఇక పాఠశాలల్లోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం మంచి రంగులతో ముగ్గులు వేసినవారికి బహుమతులు ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మురమళ్ళలోని శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం తమ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించింది.. పాఠశాల ప్రాంగణంలో రంగురంగులు ముగ్గులు వేయించారు. విద్యార్థినిలచే బొమ్మల కొలువును ఏర్పాటు చేయించారు. పండుగ రోజుల్లో ఇంటి వద్ద తయారు చేసే వివిధ రకాల పిండి వంటలను ప్రదర్శనగా పెట్టించారు. చిన్నారులకు భోగి పళ్ళు వేసి గొబ్బెమ్మల పాటలు పాడించారు. డాన్సులు చేయించారు. హరిదాసు సంకీర్తనలు, కోడిపందేలు, భోగి మంటలు ఇలా సంక్రాంతి పండుగలోని అన్ని విశిష్టతలను వివరిస్తూ వారిచేత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ గోకవరపు పెదబాబు, యాజమాన్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 10-01-2026

# అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డే శివ కుటుంబానికి జనసేన అండ

రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసిన జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ యంకప్ప



**దేవనకొండ, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామానికి చెందిన వడ్డే శివ కొద్దికాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న శివ ఆరోగ్యం విషమించడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ యంకప్ప మానవతా దృక్పథంతో స్పందించారు. రూ.20 వేలు వడ్డే శివ కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా యంకప్ప మాట్లాడుతూ, "అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడమే జనసేన సిద్ధాంతం. వడ్డే శివ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, ఆయన కుటుంబానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ సహాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందుకున్న కుటుంబ సభ్యులు యంకప్పకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమకు ఎంతో ఊరట కలిగించిందని భావోద్వేగంతో పేర్కొన్నారు. స్థానికులు కూడా జనసేన నాయకుల మానవీయ సేవలను ప్రశంసిస్తూ, ఇటువంటి సహాయ కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం.. ప్రజారోగ్యానికి వరం : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వంలో ప్రజలకు అనారోగ్య సమస్యల బాధలుండవు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం.. తమ ఆరోగ్య రక్షణకు ప్రజలకు ప్రభుత్వం అందించిన గొప్ప వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులు..వారి కుటుంబసభ్యులకు రూ. 30 లక్షల విలువైన చెక్కుల్ని అందచేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. కూటమిప్రభుత్వంలో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే సదుద్దేశంతోనే, ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి సకాలంలో ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ , జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, వెంకట రత్తయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఉపయోగకర వసువుల పంపిణీ






**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా ఆక్వాటిక్ ఫుడ్ ప్రొజీన్ ప్రైవేట్ లిమిటెడ్ షీప్రీమ్ ప్రాసింగ్ యూనిట్ వేటపాలెం పరిధిలో జరిగింది ఎస్ ఏ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌లో భాగంగా బాపట్ల తీరప్రాంతంలోని రొయ్యల ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న మహిళా కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు వేటపాలెం మండలం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 10 మంది మహిళా కార్మికులకు గృహ అవసరరాలకు సంబందించిన వస్తువులను పంపిణీ చేశారు ఈ వస్తువుల విలువ సుమారు రూ.20 వేల రూపాయలుగా అధికారులు తెలిపారు. ఈసందర్భంగా మత్స శాక అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్ మాట్లాడుతూ, రొయ్యల ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళా కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. మహిళలకు భద్రత, ఉపాధి భరోసా కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే మహిళా కార్మికులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలోప్లానెట్ మేనేజర్ రేవంత్ హెచ్ఆర్ మేనేజర్ రామాంజనేయులుదామోదర్ పి సృజన డిపిఎం స్థానిక నాయకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మహిళా కార్మికులు పాల్గొన్నారు

# "పార్టీ పట్ల నిస్వార్థ సేవే మన నిజమైన ఆస్తి"

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- తెలుగు మహిళలకు అభినందన సత్కరం



**రాజమహేంద్రవరం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ మహిళలను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఇటీవల భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని 42 డివిజన్లలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఆ పోటీల్లో సాహసోతంగా జడ్జిమెంట్ ఇచ్చిన తెలుగు మహిళలను ఈ రోజు శ్రీకన్య గ్రాండ్ లో నిర్వహించిన మీడియా సమావేశం అనంతరం సాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల సాధనలో తమ అంకితభావం, నిబద్ధత, ధైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఆయన ప్రశంసించారు. "జడ్జిమెంట్ ఇవ్వడం కంటే, అది ఇచ్చిన తర్వాత వచ్చే విమర్శలు, పొగడ్తలు, అవమానాలు అన్నింటినీ అధిగమించి సేవ చేయడం పెద్ద విషయం అని అన్నారు. ఇలాంటి మహిళా నాయకులు మన పార్టీకి నిజమైన సంపద," అని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి కార్యకర్త కృషిని గుర్తించాలని, ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "ఇలాంటి నిబద్ధత ఉన్నంతవరకు టిడిపి ఓడిపోదు," అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక కృతజ్ఞతలతో మహిళా నాయకులను శాలువాలు కప్పి సత్కరించారు. కొంతమంది డైరెక్టర్లుగా ఉన్నారని ఇంకొందరికి పదవులు రావాల్సి ఉందన్నారు. అందరినీ గుర్తిస్తామని ఇప్పటి వరకు ఒక లెక్క... ఇక నుంచి మరొక లెక్క అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారిని ఉత్సాహ పరిచారు.

# సంక్రాంతి వేడుకలతో కళకళలాడిన శ్రీ చైతన్య స్కూల్







**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక నరసరావుపేటరోడ్డులోని శ్రీ చైతన్య స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలనంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మహేష్ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలు, సాంస్కృతిక గీతాలు, నృత్యాలతో కార్యక్రమాన్ని రసవత్తరంగా మార్చారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఏం.ఎన్. అంజయ్య, అర్.ఐ.జి అప్పాజీ, పలనాడు జోన్ కోఆర్డినేటర్ కె. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బి.మహేష్, ఏవో కోటి, డీన్ షేక్ షబ్బీర్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ సృజన, ప్రైమరీ ఇన్‌చార్జ్ జె. కోటేశ్వరరావు, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ రాధిక, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రమంతటా సమగ్ర సర్వే చేసి రైతులకు అనేక సంక్షమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

వేమగిరి గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల...





**రాజమహేంద్రవరం; జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రమంతటా సమగ్ర సర్వే చేసి అర్హులైన రైతులందరికీ అనేక సంక్షమ కార్యక్రమాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు ఉదయం కడియం మండలం వేమగిరి గ్రామంలో పంచాయతీ వద్ద నిర్వహించిన మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమంలో గోరంట్ల పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రైతు సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకువస్తుందని, ఇప్పటివరకు భూ యజమాని యొక్క హక్కులని సరిగా నిర్ధారించకపోవడం హద్దులు నిర్ణయించడంలో చిన్న చిన్న తగాదాలు జరగడం వలన గ్రామాల్లో విభేదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. కొత్త సర్వే చేసి ఆ సర్వే ప్రకారం ఎవరి నిర్దేశిత భూమి వారికి అందే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అధునాతన యంత్రాలతో సర్వే చేస్తున్నారని, సర్వే పూర్తయిన వెంటనే ప్రతి రైతుకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న పట్టాదారు పుస్తకాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం జారీ చేస్తున్న పాస్ పుస్తకాలకు తేడా గమనించాలని, గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బొమ్మలతో పాస్ పుస్తకాలు జారీ చేయడంతో పాటు మన భూమిపై మనకి హక్కు లేకుండా ఒక చట్టాన్ని కూడా చేశారని జగన్మోహన్ రెడ్డికి ఫోటోల పిచ్చి, పేర్ల పిచ్చి, రంగుల పిచ్చి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేసి మీ భూమిపై మీకు పూర్తి హక్కు కల్పించిందని, ఇప్పుడు జారీ చేసే పాస్ పుస్తకాలపై ప్రభుత్వం యొక్క రాజముద్ర ఉంటుందని మరియు రైతు యొక్క ఫోటోతో పాటు అతని యొక్క భూమి వివరాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, సర్పంచ్ అన్నదేవుల చంటి, పితాని శివరామకృష్ణ, జంగా వినోద్, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి బాలాజీ, వాసంశెట్టి నాగబాబు, గుత్తుల హరి ప్రసాద్, సురపురెడ్డి జానకిరామయ్య, దంగేటి సత్తిబాబు, కాండ్రేగుల సత్తిబాబు, అప్పరి అన్నవరం, పులుపు రవి, సుంకర గోపాలకృష్ణ, దెంగేటి శ్రవణ్, ఈతకోట రాజ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ వెంకట లక్ష్మి, ఎంపీడీవో రమేష్, పంచాయతీ రూప్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు దళిత కవి కుసుమ ధర్మన్న



గోదావరి గట్టున ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షులు, మాజీ ఎంపి హర్షకుమార్




**రాజమహేంద్రవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** తొలి తెలుగు దళిత కవి కుసుమ ధర్మన్న నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని గోదావరి గట్టున ఏర్పాటు చేయాలని కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షులు, మాజీ ఎంపి జీవి హర్షకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ కుసుమ ధర్మన్న 1900 సంవత్సరంలో పుట్టి తెలుగు దళిత కవిగా సమాజంలో అణగారిన వర్గాల తరపున తన గళం, కలంతో పోరాడారన్నారు. స్థానిక కోర్లమ్మ పేటలో ఆయన పుట్టారని ఆ ప్రాంతానికి ధర్మన్న పేరు పెట్టాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, గాంధీ మహాత్ముడు, బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయులను రాజమండ్రి తీసుకువచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. దళితులకు దేవాలయాలలోకి ప్రవేశం లేని కాలంలో దళితులు దేవాలయ ప్రవేశం చేసేలాగా పోరాటాలు నడిపారన్నారు. మాకొద్దీ నల్లదొరతనం అంటూ నినదించి, నల్లదొరల పెత్తనాన్ని ఎదిరించారన్నారు. దళితులను దేవాలయ ప్రవేశం చేయించారన్న కక్షతో ప్రసాదంలో విషం పెట్టడం కారణంగా కుసుమ ధర్మన్న మరణించారన్నారు. మాకొద్దీ నల్ల దొరతనం, అసుర పురాణం, మద్యపాన నిషేదం, అంటరానితనం వంటి అనేక పుస్తకాలను రచించారని, విద్యతోనే అభివృద్ధి అని నమ్మి పిఠాపురం రాజావారితో అనేక హరిజన హాస్టల్స్‌ను ఏర్పాటుచేయించారన్నారు. అటువంటి మహనీయ వ్యక్తిని నేటి తరం స్మరించుకునే విధంగా ఆయన పేరును ఆయన నివశించిన ప్రాంతానికి పెట్టాలని, గోదావరి గట్టున విగ్రహం ఏర్పాటుచేయాలని కోరారు. కుసుమ ధర్మన్న మనుమరాలు కుసుమ రాధా మాట్లాడుతూ గోదావరి గట్టున ఎందరో సాహితీవేత్తలు, కళాకారులు విగ్రహాలు ఉన్నాయని, వాటి చెంతన ధర్మన్న విగ్రహం కూడా ఏర్పాటుచేయాలని కోరారు. నాటి అనాగరికతపై పోరాడిని ధర్మన్నను నేటి తరం స్మరించుకునే విధంగా ఆయన స్మృతి చిహ్నంగా విగ్రహం ఏర్పాటుచేయాలని హర్షకుమార్ తండ్రి రాజ్‌కుమార్ కోరారు. విలేకరుల సమావేశంలో కుసుమ బెట్టి పాల్గొన్నారు.

# మూడు డిమాండ్లతో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టి రెండో రోజుకు దిగ్విజయంగా చేరుక

ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రక్షళన కొరకు సంఘీభావం తెలిపిన ప్రజా నాయకులు, ప్రముఖులు,

వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం సభ్యత్వాలు ఇవ్వాలి

ప్రభుత్వ అధికారులు చొరవ చూపించి, సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్,





**రాజమహేంద్రవరం; జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రక్షళన జరగాలని మూడు డిమాండ్లతో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టి రెండో రోజుకు దిగ్విజయంగా చేరుకున్నారు, దీక్షలలో కుడేల్లి రత్నకిషోర్, తోటకూర పురుషోత్తం, జీ గిరీష్ కుమార్ గుప్తా,రమేష్,పిచ్చుక మహేష్ పాల్గొన్నారు ఈ నేపథ్యంలో జర్నలిస్టుల జేఏసీకి మద్దతుగా దీక్షలకు దివాన్ చెరువు తెలుగుదేశం నాయకురాలు మానవ హక్కుల సంఘం, జిల్లా అధ్యక్షురాలు ఖండవల్లి లక్ష్మ ప్రారంభించారు, త్రిబుల్ సి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావు, మరియు సీనియర్ జర్నలిస్ట్, వైవి సత్యనారాయణ, ఆర్ పి సి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడ శ్రీనివాస్ విచ్చేసి సంఘీభావం తెలిపారు, ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం సభ్యత్వాలు ఇవ్వాలి, ఈ ప్రక్షళన దీక్ష శిబిరంలో ఆర్డీవో కలెక్టరేట్ చొరవ చూపించాలని కోరారు, వ్యవస్థకు ప్రధానమైన ఫోర్త్ ఎస్టేట్ యొక్క హక్కులను కాలరాస్తుంటే,సామాన్యుల పరిస్థితి, ఏంటని భయపడుతున్నారు, ఈ విషయంపై అధికారులు చొరవ చూపించి సమగ్ర విచారణ జరిపించి, త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో డి ఏ లింకన్, సిహెచ్ రాజు, వీ రవికుమార్, పివి వెంకటేష్, టి పురుషోత్తం రాజు, ఎస్ కే యాకూబ్, వై నరేష్, కే రత్న కిషోర్, పి మహేష్, ఎం సాయిరాం, డిఏ విశాలాక్ష, ఎస్ఎస్ రాఘవేంద్ర, ఎం సత్యనారాయణ, ఎం వి ఎస్ రమేష్, పి సాయికుమార్, కే నాగరాజ్, కే లక్ష్మ, నజీర్, పి సత్యనారాయణ, ఏ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రోటోకాల్ గురించి మాట్లాడడం హాస్యాస్పదం



18 నెలల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపింది ఎరీక్షన్ బాబు

ఐదేళ్ల వైసిపి హయాంలో మీరు చేసిన అభివృద్ధి శూన్యం

పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు



**పుల్లలచెరువు జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోనీ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రోటోకాల్ సరిలేదని వైసిపి ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ టిడిపి ఇన్చార్జి ఎరీక్షన్ బాబు మీద వ్యతిరేకంగా అన్యాయపు అబద్ధాల మాటలు మాట్లాడుతూ ప్రోటోకాల్ సరిలేదంటూ ప్రజల మనసులో అబద్ధపు మాటలు నింపుతూ ప్రజల మధ్యలో ఉన్న ఎరీక్షన్ బాబునీ చూసి ఓర్వలేక ప్రశ్నించడానికి ఏమీ దొరకక ప్రోటోకాల్ అంటూ ఆరోపణలు సృష్టించారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రోటోకాల్ గురించి మాట్లాడడానికి నీకు ఏమి ఎక్కుఉంది అంటూ అసలు యర్రగొండపాలెం నియోజకవర్గంలో గతంలో ఇన్చార్జిగా వచ్చిన నువ్వు ఏ అక్కతో నువ్వు గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి ఓపెనింగ్ చేశావు ఏ హక్కుతో నువ్వు అప్పుడు వెళ్లావు అప్పుడు ఎక్కడికి పోయింది ప్రోటోకాల్ అంటూ యర్రంపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఉన్న ఎరీక్షన్ బాబు మీద తప్పుడు ఆరోపణలు సృష్టిస్తే ఊరుకునేది లేదంటూ పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాయితీగా యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలకి మంచి జరగాలని నువ్వు అనుకుంటే అసెంబ్లీకి వెళ్ళు ప్రజల సమస్యలను పరిష్కరించు అంతేకానీ ఇలా ప్రోటోకాల్ లేదని నియోజకవర్గంనీ అభివృద్ధి చేస్తున్న ఎరీక్షన్ బాబు మీద తప్పుడు ఆరోపణలు సృష్టిస్తే ఊరుకునేది లేదంటూ అన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ములేక వైసీపీ నాయకులు డొంక తిరుగుడు మాటలు మాట్లా డుతున్నారని, వైసీపీ ఐదేళ్లలో చేయలేని పనులు ఎరిక్షన్ బాబు కేవలం 18 నెలల్లోనే చేసి చూపించారూ. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమని వైసీపీకి సవాల్ విసిరారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ప్రజల సమస్యలపై ఎరిక్షన్ బాబు నిరంతరం పోరాటం చేశారని గుర్తుచేశారు. ఎరీక్షన్బాబు ప్రోటోకాల్ ఉల్లం ఘిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో దళితులు ఎక్కువమంది ఉన్నారు వారి సమస్యలపై దృష్టి పెట్టు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పరిష్కరించే వారే లేక పట్టించుకునే నాధుడు లేక విడిచిపెట్టి వలస పోతున్నారు వారిపై దృష్టి చూపి వాళ్ల సమస్యలు తీర్చు వలసపోకుండా చూడు అసెంబ్లీకి వెళ్ళు వాళ్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అడుగు అంతేకానీ యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రోటోకాల్ లేదు మమ్మల్ని పిలవట్లేదు మమ్మల్ని పట్టించుకోవట్లేదు అంటూ విమర్శలు పుట్టించమాకు . ప్రజలకు మంచి చేస్తే ప్రజల కార్యక్రమానికి ప్రజలే పిలుస్తారు. ఇప్పుడు ఆయన ప్రోటోకాల్ గురించి మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు ఎరిక్షన్ బాబుపై అవాకులు, చవాకులు పేలుతున్నారని, అంత కంటే ఎక్కువగా మాట్లాడటం తమకు కూడా తెలుసు నన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలి కారు. టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ అని, అందువల్లే పార్టీ లైన్ దాటడం లేదని తెలిపారు. ప్రోటోకాల్ విష యంలో ఎరిక్షన్బాబు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ వద్ద సమాధానం లేదని స్పష్టంగా అర్థ మవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కయ్య, తెలుగు యువత గ్రామ అధ్యక్షులు మేడికొండ రామారావు, ముటుకుల సొసైటీ డైరెక్టర్ గద్దె వెంకటేశ్వర్లు, ఐటివరం గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సోమేపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు...



# ఏపీ టిట్కో గృహ సముదాయాలలో గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం

ప్రజా సమస్యలు నమోదు చేసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాము పఠాన్ సమద్ ఖాన్

**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" కార్యక్రమం శుక్రవారం నాడు 38 వ వార్డు పరిధిలోని మదర్ థెరిస్సా కాలని,పోలిరెడ్డి పాలెం ,జిడ్డు కాలని ఏపీ టిట్కో గృహ సముదాయాలలో ప్రాంతాల్లో ఉదయం 6-30 గంటల నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,38 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నమోదు చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జంగా సుజాత,క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, రత్న రెడ్డి పట్టణ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ముస్తఫా, శిఖ నాగరాజు, యాదాల శీను, యాదాల సుజాత , కనుమూరి సత్యం, ఆరికట్ల భూలక్ష్మ , జంజనం వెంకటేశ్వర్లు, దుపాటి మధు, షేక్ నాగూర్ , షేక్ జాన్ బి , శ్రీకాంత్ ,అబ్దుల్లా , తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 10-01-2026

## కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు

– ఎస్.ఐ పి చౌడయ్య



**యర్రగొండపాలెం జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు, పేకాట లకు ఎటువంటి అనుమతులు లేవని ఎర్రగొండపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పి చౌడయ్య అన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## సత్య భారతి స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**శంఖవరం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని మండపం గ్రామంలో శ్రీ సత్య భారతి స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం కరస్పాండెంట్లు కోలా చంద్రరావు, పన్నీరు వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశేషాలను ఆచార, వ్యవహారాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ సంబరాలలో సందేశాత్మకమైన రెండు నాటికలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, భోగిమంటలు, హరిదాసు, డూడు బసవన్న, శ్రీ కృష్ణుడు, ఎద్దుల బండి, కోడి పుంజులు, పూరి గుడిసె, సాంప్రదాయబద్ధమైన పనిముట్లను ప్రదర్శించారు. ఈ సంక్రాంతిని కొత్త అల్లుళ్ళు, పిండి వంటలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. 15 ఏళ్ళుగా ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని కరస్పాండెంట్లు చంద్రరావు, వీరబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో కె సుజాత, రమ్య, వి దివ్యశ్రీ, టి నందిని, ఎన్ గంగా భవాని, వి నాగలక్ష్మి, వి గంగ, లక్ష్మి దుర్గ, గంగా లక్ష్మి, యు సీతా బాల, టి మాధవి, ఎమ్ రాజ్యలక్ష్మి, ఎం జోసెఫ్, పి లవకుశలు బృందాన్ని సత్య భారతి స్కూల్ యాజమాన్యం కోలాచందర్రావు పన్నీరు వీరబాబు అభినందించారు. కార్యక్రమంలో స్కూలు పూర్వ విద్యార్థులు వేల్పుల మల్లా సాయి, పన్నీరు అజయ్ చంద్ర అధిక సంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటకాలువలోనికి మురుగునీటి చెత్త

### కలవకుండా మెస్ ఏర్పాటు

ఫలించిన నీటి సంఘం అధ్యక్షుని కృషి.




**ఆలమూరు, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** పంట కాలువలోకి మురుగు కాలువ నీరు రావడంతోపాటు డ్రైన్లోని చెత్త వచ్చేయడంతో పంటకాలువ నీరు దిగువకు వెళ్లక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడం షరా మామూలుగా మారింది. ఆలమూరు లాకు వద్ద నుంచి ఆలమూరు మీదుగా చింతలూరు,సంధిపూడి, వెదురుమూడి గ్రామాల ఆయకట్టుకు వెళ్లే పంటకాలువలోనికి ఆలమూరు పంచాయతీ మురుగు కాలువ నీటితోపాటు, చెత్తకూడా వచ్చేయడంతో పంటకాలువ మూసుకుపోతుందని చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయితే ఆయన విజ్ఞాపనను వారెవరూ పట్టించుకోకపోవడంతో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని ఆయన గట్టిగా ప్రస్తావించారు. మురుగు నీటితోపాటు, చెత్తా చెదారం వచ్చేయడంతో పంటకాలువ మూసుకుపోతుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో పంటకాలువలోనికి చెత్త వెళ్లకుండా మెస్ తయారు చేయించి శుక్రవారం సాయంత్రం పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం పంట కాలువలోకి చేరకుండా సమస్య పరిష్కారానికి కృషిచేసిన నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావును పలువురు రైతులు అభినందించారు.

## డాక్టర్ జాన్ డేవిడ్ సేవలు ఆదర్శనీయం : జెస్సీ ఎస్ బర్నబాస్



**చిలకలూరిపేట జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** కష్టాల్లో ఉన్న పేద వర్గాలను ఆదుకోవడం తో పాటు వారి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని లక్ష్యంతో విద్యా బుద్ధులు నేర్పించిన డాక్టర్ జాన్ డేవిడ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫా ర్ కార్నర్స్ డైరెక్టర్ డాక్టర్ జెస్సియస్ బర్నబాస్ అన్నారు. పట్టణంలోని ఏఎంజి సమస్త ప్రాంగణంలో శుక్రవారం డాక్టర్ జాన్ డేవిడ్ వర్ధంతిని పురస్కరించుకొని వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెస్సి ఎస్ బర్నబాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవుని పిలుపుమేరకే ఆయన ఏ ఎం జి, ఫార్ కార్నర్స్, వేద సంస్థలను స్థాపించడం ద్వారా ఉచిత విద్యతోపాటు వేలాదిమంది వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించడంతోపాటు పాటు వారి కుటుంబాలకు బాసటగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం జాన్ డేవిడ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యంబాబు , బోర్డు సభ్యులు మోజస్, ప్రసన్న, పీటర్ తదితరులు పాల్గొన్నారు

## జగనన్నకు సంక్రాంతి సంబరాల ఆహ్వాన పత్రిక అందజేసిన తాటిపర్తి.





**యర్రగొండపాలెం, జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి సంబరాలలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి ఎడ్ల బల ప్రదర్శన పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అందజేశారు.అంతే కాకుండా శుక్రవారం రోజు అయన స్వయంగా జరుగబోయే సంబరాల ఏర్పాట్లను పరిశీలించారు.

# అంతర్జాతీయ రైడర్స్ ఆఫ్ రోటరీ సభ్యులకు అపూర్వ స్వాగతం

మూడు రాష్ట్రాలలో కొనసాగనున్న రైడర్స్ యాత్ర 75 రోటరీ క్లబ్ల సందర్శన: టీమ్ లీడర్ వినాయక్ ప్రభు వెల్లడి








**కాకినాడ జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** దక్షణ భారతదేశంలో వున్న రోటరీ డిస్ట్రిక్ట్ మధ్య స్నేహభావం పెంపొందించేందుకు అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంటారు అందులో భాగంగా పదవ ఇంటర్నేషనల్ బైక్ రైడర్స్ అండ్ కార్ ఎక్స్పెండిషన్ బృందానికి కాకినాడ నగరంలో ఉన్న రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులందరూ స్థానిక అచ్చంపేట లో సంప్రదాయ పద్ధతిలో బృందానికి రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్వర్యంలో ఘనంగా పలికారు. అందరికీ పూలమాలలు వేసి తిలకం దిద్దారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ 3181 (మైసూర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ బృందానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఫ్లాగ్ అఫ్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ బృందం వైజాగ్, విజయవాడ, హైదరాబాద్ కర్నూల్, హెరీస్పేట, షిమోగా మంగళూరు, కుశాల్ నగర్ మీదుగా మైసూర్ చేరుకుంటుంది ఈ సమావేశంలో గౌరవ అతిథిగా రోటరీ క్లబ్ మైసూర్ వెస్ట్ అడ్వైజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రసంగించారు. వివిధ దేశాలకు చెందిన 21 మంది అంతర్జాతీయ రొటేరియన్స్ ఈబైక్ రైడర్స్ మరియు కార్ యాత్రలో పాల్గొన్నారు. రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలో ఉన్న అన్ని రోటరీ క్లబ్బులు సంయుక్త (జాయింట్ సమావేశం స్థానిక ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్ లో ఉన్న రోటరీ సెంట్రల్ ట్రస్ట్ బిల్డింగ్ సమావేశ మందిరంలో రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షులు సి వి ఉమ అధ్యక్షతన జరిగింది. చోటరీ కాకినాడ క్లబ్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్, రోటరీ గ్రీన్ సిటీ క్లబ్, రోటరీ ఎలైట్ క్లబ్, రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్, రోటరీ సన్ రైజ్ క్లబ్ లకు చెందిన కార్యవర్గము మరియు సభ్యుల బృందము అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టీమ్ లీడర్ వినాయక ప్రభు (మైసూర్) మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు రైడర్స్ ఆఫ్ రోటరీ యాత్ర దక్షణ భారత దేశంలో మూడు రాష్ట్రాలందు నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 2300 కిలోమీటర్లు ప్రయాణం కొనసాగుతుందని, 75 రోటరీ క్లబ్బులను సందర్శించుకుంటూ గమ్య స్థానమైన మైసూర్ చేరుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఉన్న వివిధ ప్రాంతాలను రైడర్స్ ఆఫ్ రోటరీ యాత్ర పేరుతో గత తొమ్మిది సంవత్సరాలుగా వినూత్న కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని వినాయక ప్రభువు వివరించారు. విశాఖ నుండి ప్రారంభమైన యాత్రకు డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పూర్తి సహాయ సహకారాలు అందించడం వల్ల ఎంతో అల్లదకరంగా సాగుతోందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. ముఖ్యఅతిథి రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ యాత్ర ద్వారా భారతదేశం యొక్క సంస్కృతి సంప్రదాయాలతో పాటు వారసత్వ సంపద ను విదేశీ రోటరీ సభ్యులకు పరిచయం చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. కాకినాడలో ఉన్న ఏడు రోటరీ క్లబ్బులు సంయుక్తంగా ఈ బృందానికి అపూర్వ స్వాగతం పలికారని చెప్పారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3020 రోటరీ ఫ్లాగ్ ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు చేతుల మీదుగా విదేశీ రోటరీ సభ్యుల బృందానికి అందజేయగా వారు కూడా వారి వారి దేశాలకు చెందిన రోటరీ ఫ్లాగ్ లను కృతజ్ఞతాపూర్వకంగా అందజేశారు. రోటరీ సెంట్రల్ క్లబ్ పూర్వాధ్యక్షులు వాకచర్ల సూర్యం విదేశీ రోటరీ సభ్యుల బృందానికి ప్రత్యేక శాలువాతో సత్కరించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన లు మాట్లాడుతూ రోటరీ జాయింట్ మీటింగు ఉండడంవల్ల రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం ముందుగా రోటరీ సెంట్రల్ క్లబ్ తో కలిసి నిర్వహించామని అన్నారు. ఈ జాయింట్ మీటింగు సందర్భంగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ రోటరీ సభ్యులతో పాటు భారతదేశంలో ఉన్న రోటరీ సభ్యులతో ఫెలోషిప్ అండ్ ఫ్రెండ్షిప్ పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. వివిధ దేశాలకు చెందిన బైక్ రైడర్స్ మరియు కార్ రైడర్స్ కాకినాడ నుండి నగరానికి చేరుకోవడం గొప్ప విషయంగా ప్రస్తావిస్తూ అంతర్జాతీయ స్నేహ సౌభ్రాతృత్వాలకు మంచి వేదిక అవుతుందన్నారు. ఇటువంటి అవకాశం కల్పించిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ పవన్, ఫాస్ట్ డ్రిస్టిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. వి. ఎస్ రావు, డాక్టర్ పూషా వీరభద్ర రెడ్డి అసిస్టెంట్ గవర్నర్లు అప్ప సాని కృష్ణకుమారి, సురభి శారద, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు తడాల సత్యనారాయణ (బుజ్జి)కార్యదర్శి జివి వి సత్యనారాయణ,మాజేటి పవన్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, చోడిశెట్టి పద్దరాజు, ఉమా మహేశ్వర రావు. బదిరెడ్డి వెంకన్న పరశురామ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వాడ్రేవు శీనుపై వచ్చిన వార్తకు ఖండన



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

అఖండ భూమి

epaper.akhandabhoominews.com
03 Jan 2026 - Page 6

## యానాం ఫెర్రీస్పాట్ లాడ్జిలలో ప్రభుత్వ ఉద్యోగి వాడ్రేవు శ్రీను,ఒక పత్రిక విలేఖరి సహకారంతో పేకాటలు వ్యభిచారాలు

**యానం జనవరి 02 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను ఒక పత్రికవిలేఖరి సహకారంతో మరియు యానం పోలీసు ఉన్నతా ధికారులు మరియు మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అండదండలతో యానం ఫెర్రీ స్పాట్ లాడ్జిలలో నిబంధనలకు విరుద్ధంగా పేకాటలు మరియు వ్యభిచారాలు నిర్వహిస్తున్నాడని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..యానం బీచ్ రోడ్ జీసస్ స్టాట్యూ దగ్గరలో ఉన్న ఫెర్రీ స్పాట్ లాడ్జిల పేరుతో సుమారు 3 లాడ్జీలను నిర్వహిస్తున్న యానం మార్కెట్ కమిటీ ప్రభుత్వ కార్యాలయంలోతూకం వేసేవ్యక్తికి సహాయకుడుగా సుమారు 40 వేల జీతం తీసుకుంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను ఈవ్యక్తి మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అనుచరుడని ఇతను ఫెర్రీ స్పాట్ లాడ్జిలలో అసాంఘిక(పేకాటలు వ్యభిచారాలు) కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకరోజుకు సుమారు కోటీ రూపాయల పేకాటలు జరుగుచున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి...ఈలాడ్జిలకు యానం మున్సిపాలిటీ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అగ్నిమాపక సిబ్బంది తదితర ప్రభుత్వశాఖల అనుమతులు లేకుండా లాడ్జీలను నిర్వహిస్తున్న వైనంపై గతంలో



నిర్వహిస్తున్న వాడ్రేవు శ్రీను కే అండగా దండలుగా నిలుస్తూ మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు- పోలీసులా?అని వాపోతున్న ప్రజలు.. గతంలో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పేకాట క్లబ్బులు నిర్వహించకపోయినా నిర్వహిస్తున్నారని నిందలు మోపిన మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు/అనుచరులు గొల్లపల్లిపై ఎన్నెన్నో ఆరోపణలు చేసి యానాం ప్రజలను తప్పుదారి పట్టించారని,ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే మల్లాడి క ృషా?రావు అనుచరుడే ఈలాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మల్లాడి కృషా?రావు ఎందుకు నోరుమెదపడం లేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు...ఏది ఏమైనా యానం ఫెర్రీ స్పాట్ మరియు బైపాస్ శ్రీమంకీస్ బార్ అండ్ రెస్టారెంట్,స్కై బార్ వెనకాల బిల్డింగ్, కనకాలపేట చివరన ఓల్డ్ క్లబ్ బిల్డింగ్ మరియు పలులాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలుకూడా జరుగుతున్నాయని వీటిపైన కూడా యానం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ మరియు సూపరింటెండెంట్ పోలీసుఅధికారులు స్పందించి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న లాడ్జిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

**జనవరి 09 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం లో వాడ్రేవు శీను అనే ప్రభుత్వ ఉద్యోగి అసాంఘిక కార్యక్రమాలకు పాలు పడుతున్నాడని ఈనెల 3 న వచ్చిన వార్తను వాడ్రేవు శీను తీవ్రంగా ఖండించారు. తాను ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నానే తప్ప ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు పాలు పడలేదని తనపై మందపాటి సత్తిబాబు తప్పుడు వార్తను రాసారని ఆ వార్త పూర్తిగా ఆ వాస్తవం అన్నారు. ఆ తప్పుడు వార్త వ్రాయండ వల్ల సమాజంలో గౌర మర్యాదలతో జీవించే నా పరువు ప్రతిష్టలు భంగం కలిగించడమే కాకుండా ఫ్యామిలీ పరంగా అనేక అవమానాలు ఎదుర్కొన్నాను అన్నారు అధికారుల నుండి అనేక విమర్శలు దానికి బదులు ఇవ్వాలని కోరడం తప్పుడు వార్తకు నేను బదులు ఇవ్వటం అనేక మానసిక ఆందోళనలకు గురవడం జరిగిందన్నారు వ్యక్తిగత విభేదాలు కారణంగా యానంలో కొన్ని మధ్య తరగతి కులాలకు చెందిన ఉద్యోగులను టార్గెట్ చేస్తూ ఈ విలేకరు తప్పుడు వార్తలు రాస్తున్నాడని ఆయన ఒక ప్రకటన ద్వారా తన కండన తెలియజేశారు యానం విలేకర్ మందపాక సత్తిబాబు రాసిన వార్తకు సంబంధించి సంస్థ ఎడిటర్ గారికి ఏ విధమైన ఆధారాలు ఇవ్వకపోవడం వల్ల విలేకరు రాసిన వార్త పూర్తిగా ఆ వాస్తవం అని గుర్తించి సంస్థ తరపున విలేకర్ రాసిన తప్పుడు వార్తకు సంజాషి కోరడం జరుగుతుంది

## మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న

# ఆలమూరు జనార్ధన స్వామివారు



**ఆలమూరు, జనవరి 9(అఖండ భూమి న్యూస్):** నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారు ధనుర్మాసం పూజల్లో భాగంగా ఈ శనివారం మత్స్యావతారంలో దర్శనమివ్వనున్నారు. సోమకాసురుడు అనే రాక్షసుడిని వధించి వేదాలను రక్షించిన శ్రీమహావిష్ణువు మొదటి అవతారమైన మత్స్యావతారంలో జనార్ధన స్వామి వారు దర్శనం ఇవ్వడం విశేషం. ప్రళయ కాలంలో మహర్షులను, జీవులను రక్షించిన మత్స్యావతారంలో స్వామి వారిని దర్శించుకోవడం అత్యంత పుణ్యఫలంగా పెద్దలు చెబుతారు. ఈ అవతారంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల మనోశాంతి లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం. నారద మహర్షి ప్రతిష్టించిన ఈ ఆలయంలో స్వామివారి దర్శనం ద్వారా శుభ ఫలితాలు కలుగుతాయని స్థలపురాణం ద్వారా తెలుస్తుంది. ఇందుకు తగిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు.

## ఏ వి ఆర్ గ్లోబల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**గండీడ్ . జనవరి 9. (అఖండ భూమి న్యూస్ ) :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ఏ వి ఆర్ గ్లోబల్ స్కూల్ పాఠశాల యందు విద్యార్థులకు రంగవల్లి కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాగరి భగవంతు రెడ్డి మరియు ఉపసర్పంచ్ చెన్నయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల రంగవల్లి పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి మరియు రెండవ బహుమతి అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు పాఠశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాఠశాలప్రిన్సిపల్ అంజయ్య గౌడ్ మరియు ఉపాధ్యాయ బృందం వార్డు మెంబర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసే నివాళులు అర్పించిన కల్లూరి...



**రాజపేట జనవరి 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని సింగారం గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి కరుణాకర్ రెడ్డి మాతృమూర్తి జయమ్మ శుక్రవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎండి ఆబిద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, సింగారం మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి లతో కలిసి జయమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## పశువుల ఉచిత గర్భకోష నివారణ చికిత్సలు



**రాజపేట జనవరి 9. (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నెమల గ్రామంలో శుక్రవారం నాడు పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ నల్లగొండ, రాజపేట శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పశు గర్భకోశ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పులి రాజు, ఉప సర్పంచ్ శివకుమార్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలం పశువైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పాడిపశువులకు, ఈడిన తర్వాత తప్పకుండా 3 నెలల కు కట్టించాలని సూచించారు. పోషణలో పిండి పదార్థాలు, మాంసం కృత్తులు, విటమిన్లు, స్థూల సూక్ష్మ పోషకాలు, మినరల్స్ సమతుల్యంగా ఇస్తే పాడిపశువులు సరైన సమయంలో ఎదకొచ్చి, మూడు నెలల లోపు కట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు 100 రోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆవులు, గేదల పాకల కోసం లక్ష రూపాయలు, గొర్రెలు, మేకల పాకల కోసం 92000, కోళ్ల పాకల కోసం రెండు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ చికిత్స శిబిరంలో రఘునాథపురం పశువైద్యాధికారి డాక్టర్ కె భాస్కర్, గోపాలమిత్ర సూపర్వైజర్ గోపగాని భాను ప్రసాద్, గోపాలమిత్రాలు మహేష్, సట్టు బాలకిషన్, రామ్ చందర్, శ్రీశైలం, పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, అజయ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు...